

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

3rd ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 08 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 281/ పేజీలు : 8 / వెల : రూ.5/-

అమరావతిపై చంద్రబాబు సర్కార్ ఫుల్ ఫోకస్..



## భారమైనా భరించాల్సిందే..

**విద్యుత్ చార్జీల పెంపుపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన..**

ఏపీ ప్రజల నెత్తిన విద్యుత్ చార్జీల పిడుగు తప్పదంటూ ఏపీ సర్కార్ ఫుల్ క్లారిటీ ఇచ్చింది.. విద్యుత్ చార్జీల పెంపు వైసీపీ పాపమేనని.. ఈసారికి తప్పదు. భారమైనా భరించాల్సిందే.. అంటూ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు వైసీపీ పాపమే.. ఈసారికి తప్పదు. భారమైనా భరించాల్సిందే. వాళ్ల అప్పుల పాపాలు.. మనకు శిక్షలు అంటూ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏపీలో విద్యుత్ ట్రూఅప్ చార్జీలపై పొలిటికల్ దుమారం మొదలైన నేపథ్యంలో సీఎం చంద్రబాబు గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ ఛార్జీల భారమైతే తప్పదంటూ స్పష్టమైన సంకేతాలిచ్చారు. గత ప్రభుత్వ పాపాలకు పర్యవసానం అని.. డిస్కమ్‌లకు ఇచ్చిన అనుమతిని రద్దుచెయ్యలేమన్నారు. విద్యుత్ చార్జీల పెంపు వైసీపీ పాపమే అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. అంతేకాకుండా టీడీపీ ప్రభుత్వం మాత్రం ఐదేళ్లు ఏ భారం మోపదని భరోసా ఇచ్చారు.

**ట్రూఅప్ చార్జీలంటే ఏంటి..?** అయితే.. ట్రూఅప్ చార్జీల రూపంలో ఏపీ ప్రజలు జనవరి నుంచి 15 నెలలపాటు అదనపు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. అసలు ట్రూ అప్ అంటే ఏంటంటే.. ఈఆర్‌సీ ఆమోదించిన రెవెన్యూ వ్యయం కన్నా అధికంగా చేసిన ఖర్చులను డిస్కమ్‌లు ట్రూ అప్ చార్జీల పేరుతో వినియోగదారులు నుంచి వసూలు చేసుకుంటాయి. ఇంతకీ.. ట్రూ అప్ చార్జీల భారం ఎంతో తెలుసా! అక్షరాలా.. 17వేల 898 కోట్ల రూపాయలు. ఇందులో

..2వ పేజీలో

### చంద్రబాబు నాయకత్వంలో పంచాయతీల....


# బలోపేతానికి కృషి

- సర్పంచుల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తి చేశాం
- గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం..
- ప్రజలకు మేలు చేద్దామనే ఆలోచన ఉన్న అధికారులు నా పేషీలో ఉండటం నా అదృష్టం
- ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం
- 2014-19 కాలానికి సంబంధించిన పనులకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు
- పెండింగ్ నిధుల విడుదలకు కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపాం
- సర్పంచులకు ప్రథమ పౌరుల స్థానం ఇవ్వాలి..పంచాయతీలకు నిధులు ఎక్కువ కావాలి
- 12,900 పంచాయతీల్లో నిధులను గత ప్రభుత్వం వాడుకుంది
- ఇతర అవసరాలకు రూ.8,629 కోట్లు మళ్లింపు,. ఈ అంశాలను సీఎం, ఆర్థిక శాఖ దృష్టికి తీసుకెళ్తా..
- మరో నెలలో రూ.750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబోతున్నాయి..
- ప్రధాని మోదీ కూడా గ్రామీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు..
- గత ప్రభుత్వం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించింది..
- సరిచేయడానికి చంద్రబాబు అనుభవం కీలకంగా మారింది..
- పంచాయతీలను బలోపేతం చేసేందుకు చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నాం
- గ్రామ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి పెట్టుకుంది...
- ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా గ్రామ వాలంటీర్ల అంశమే లేదు...
- జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తాం...
- చెరువుల్లో పూడికలు తీసి, నీరు కలుషితం కాకుండా చూడాలి...
- పంచాయతీరాజ్ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించేలా చర్యలు తీసుకుంటాం..
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

2లో

సర్పంచుల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తి చేశామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

**మంగళగిరి:** సర్పంచుల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తి



చేశామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కేరళ నుంచి ఐఏఎస్ అధికారి కృష్ణతేజను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చామని.. ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పవన్ చెప్పారు. ఈ మేరకు మంగళగిరిలోని క్యాంపు కార్యా లయంలో సర్పంచుల సంఘాల ప్రతినిధులతో పవన్ సమావేశమ య్యారు. "ప్రజలకు మేలు చేద్దామనే ఆలోచన ఉన్న అధికారులు నా పేషీలో ఉండటం నా అదృష్టం. ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం. 2014-19 కాలానికి సంబంధించిన పనులకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. పెండింగ్ నిధుల విడుదలకు కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపాం. సర్పంచులకు ప్రథమ పౌరుల స్థానం

## డిప్యూటీ సీఎం పవన్, హెూం మంత్రి అనిత భేటీ

- చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు
- జనసంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం శ్రమించే ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం
- తానూ ఫేక్ పోస్టు బాధితురాలినంటూ అంటూ అనిత పవన్ కల్యాణ్‌తో అన్నారు
- తన కూతురు కన్నీరు చూసే తాను ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశానని పవన్ వెల్లడి

**అమరావతి:** ముఖ్యమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,



హెూంమంత్రి అనిత మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హెూం శాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కల్యాణ్‌కు అనిత వివరించారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు అనిత తెలిపారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం శ్రమించే ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని నేతలు చర్చించుకున్నారు. తానూ ఫేక్ పోస్టు బాధితురాలినంటూ అంటూ అనిత పవన్ కల్యాణ్‌తో అన్నారు. తన కూతురు కన్నీరు చూసే తాను ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశానని పవన్ వెల్లడించారు.



### చంద్రబాబు కృషి వల్లే ఐటీ రంగంలో

## అద్భుత ఫలితాలు

- ఉన్నత విద్య కోసం తాను కూడా విదేశాలకు వెళ్లి వచ్చాను
- మనకు, విదేశాల్లో ఉన్నత విద్యకు తేడాలు ఉన్నాయి
- అమరావతిలోని విట్ వర్సిటీలో అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శన
- విదేశాల్లో పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు ఉండరు..
- అంతర్జాతీయ కంపెనీల్లో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉన్నారు
- ఐటీ రంగం అభివృద్ధి కోసం చంద్రబాబు చేసిన కృషి వల్లే అద్భుత ఫలితాలు
- మన విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు..
- విదేశాల్లో ఇప్పుడు మన తెలుగు వాళ్లు మంచి స్థానాల్లో ఉన్నారు
- గెలవడం కోసం నిలబడాలన్న మాటను విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలి
- అంతర్జాతీయ పరిణామాల గురించి అవగాహనతో ఉండాలి
- రాబోయే 25 ఏళ్లలో ఇండియా మరింత అభివృద్ధి చెందనుంది
- వికసిత్ భారత్, వికసిత్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం
- ప్రపంచ ఆర్థికశక్తిగా భారత్ ఎదిగేందుకు అవకాశం ఉంది : మంత్రి లోకేశ్

**అమరావతి :** ఉన్నత విద్య కోసం తాను కూడా విదేశాలకు వెళ్లి వచ్చానని మంత్రి లోకేశ్ తెలిపారు. మనకు, విదేశాల్లో ఉన్నత విద్యకు తేడాలు ఉన్నాయని చెప్పారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి నారా లోకేశ్ హాజరై మాట్లాడారు. విదేశాల్లో పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు ఉండరని


..2లో

# అలాంటి వారిని వదిలిపెట్టాలా?

## సోషల్ మీడియా పోస్టులపై సీఎం చంద్రబాబు ఫైర్

- ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు
- అవసరమైన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు
- పాత ప్రభుత్వం దుర్మార్గంతో విద్యుత్ ఛార్జీలు కొంతవరకు పెంచాల్సి వచ్చింది
- ఛార్జీలు పెంచకుండా ఉండే బాధ్యత తనదని స్పష్టం..చరిత్రలో గుర్తుండిపోయేలా అమరావతి ఉద్యమం చేశారు
- ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది..
- అధికారం పోయాక వైకాపా నేతలు అభివృద్ధికి ఆటంకం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు
- మానసికంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం
- నేరస్థులు రాజకీయ ముసుగులో ఉన్నారు.. ఘోరాలు చేస్తున్నారు. ఆస్తులు కొట్టేస్తున్నారు
- దేశం, ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తా. ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఖబడ్దార్..
- హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు. చేతగానితనం అనుకోవద్దు. మీరు మనుషులేనా?
- నేరస్థుల కట్టడి చేసేందుకు పోలీసులను సమర్థంగా తీర్చిదిద్దుతాం : ఏపీ సీఎం చంద్రబాబునాయుడు

> ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టుల పెడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.



**అమరావతి:** ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. దీనికోసం అవసరమైన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజధాని పరిధిలోని తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ (జీఐఎస్)ను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. పాత ప్రభుత్వం దుర్మార్గంతో విద్యుత్ ఛార్జీలు కొంతవరకు పెంచాల్సి వచ్చిందన్నారు. అది తాను తీసుకొచ్చింది కాదని చెప్పారు. ఛార్జీలు పెంచకుండా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు. చరిత్రలో గుర్తుండిపోయేలా అమరావతి ఉద్యమం చేశారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు. అధికారం పోయాక వైకాపా నేతలు అభివృద్ధికి ఆటంకం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని.. మానసికంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి అనిత, ఎమ్మెల్యేలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ బిడ్డలపైనా ఇష్టారీతిన పోస్టులు పెట్టారని.. అలాంటి వారిని వదిలిపెట్టాలా? అని ప్రశ్నించారు. బాంబులకు కూడా భయపడలేదని.. కానీ తన గురించి అసెంబ్లీలో దుర్మార్గంగా మాట్లాడినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. కొవ్వు ఎక్కువై నేరస్థులుగా తయారవుతున్నారని తీవ్ర స్వరంతో సీఎం వ్యాఖ్యానించారు. ఆ కొవ్వును కరిగిస్తామన్నారు.

**మీకూ, మృగాలకు తేడా ఏంటి?...** "నేరస్థులు రాజకీయ ముసుగులో ఉన్నారు.. ఘోరాలు చేస్తున్నారు. ఆస్తులు కొట్టేస్తున్నారు. అదే సమయంలో ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం అంటున్నారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని సాక్షిలో ప్రసారం చేశారు. నేనూ నమ్మాను. ఆ తర్వాత అది భయంకరమైన హత్య అని తేలింది. కరుడుగట్టిన నేరస్థుడు ఎలాంటి పనులు చేస్తాడో గుర్తుపెట్టుకోవాలి. దేశం,

..2వ పేజీలో

సూర్య

శుక్రవారం 08 నవంబర్, 2024

# అలాంటి వారిని వదిలిపెట్టాలా?

**(మొదటిపేజి తరువాయి)** ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తా. ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఖబడ్దార్. హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు. చేతగానితనం అనుకోవద్దు. మీరు మనుషులేనా? మీకూ, మృగాలకు తేడా ఏంటి?భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేయడమా? అసభ్య, అశ్లీల పోస్టులు పెట్టడమా? ఏ చట్టం మీకు ఈ హక్కు ఇచ్చింది? దీనిపై సీరియస్‌గా ఆలోచిస్తున్నా. పకడ్బందీగా చట్టం తీసుకొస్తాం. నేరస్థుల కట్టడి చేసేందుకు పోలీసులను సమర్థంగా తీర్చిదిద్దుతాం" అని చంద్రబాబు అన్నారు.

**దుర్మార్గపు ఆలోచనలతో జగన్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు...** అంతకుముందు విద్యుత్ అంశంపై సీఎం మాట్లాడారు. విద్యుత్ వినియోదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు."1998లో తొలితరం విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. 2004 నాటికి అన్ని సబ్‌స్టేషన్‌లు



ఆధునీకరించాం. ట్రాన్స్‌మిషన్ నష్టాలు తగ్గించి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. 2014లో నేను సీఎం అయ్యాక సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాం. రాష్ట్రంలో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాం. ఆధునిక సాంకేతికతతో గ్యాస్ ఆధారిత విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించుకోవడం గర్వకారణం. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపన చేసిన 12 సబ్‌స్టేషన్‌లు, 10 ట్రాన్స్ మిషన్ లైన్ల పనులు ఏడాదిలోపు పూర్తవుతాయి. రూ.1.25లక్షల కోట్ల అప్పు విద్యుత్ రంగంలోనే ఉండటం ఆశ్చర్యం కలిగించింది. రాష్ట్రంలో 2019 తర్వాత విద్యుత్ విధ్వంసం జరిగింది. గత ప్రభుత్వం కేంద్రం నిధులు సహా డబ్బులన్నీ దారి మళ్లించేసింది. దుర్మార్గపు ఆలోచనలతో విద్యుత్ ఒప్పందాలను జగన్ రద్దు చేశారు. పీపీఏల రద్దుపై కోర్టులు మొట్టికాయలు వేసినా మారలేదు. వాడని విద్యుత్‌కు రూ.9వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 9 సార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32,166 కోట్ల భారం మోపారు" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు కృషి వల్లే ఐటీ రంగంలో

# అద్భుత ఫలితాలు

**(మొదటిపేజి తరువాయి)** చెప్పారు. అంతర్జాతీయ కంపెనీల్లో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉన్నారని పేర్కొన్నారు. "ఐటీ రంగం అభివృద్ధి కోసం చంద్రబాబు చేసిన కృషి వల్లే అద్భుత



ఫలితాలు వచ్చాయి. దీంతో మన విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. విదేశాల్లో ఇప్పుడు మన తెలుగు వాళ్లు మంచి స్థానాల్లో ఉన్నారు. గెలవడం కోసం నిలబడాలన్న మాటను విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలి. అంతర్జాతీయ పరిణామాల గురించి అవగాహనతో ఉండాలి. రాబోయే 25 ఏళ్లలో ఇండియా మరింత అభివృద్ధి చెందనుంది. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ నినాదంతో ముందుకెళ్తున్నాం. ప్రపంచ ఆర్థికశక్తిగా భారత్ ఎదిగేందుకు అవకాశం ఉంది" అని లోకేశ్ తెలిపారు.

# భారమైనా భరించాల్సిందే..

**(మొదటిపేజి తరువాయి)** 6 వేల 72 కోట్ల రూపాయల మేర ట్రూ అప్ ఛార్జీలను వినియోగదారుల నుంచి వసూలు చేసుకోడానికి ప్రభుత్వం అనుమతించింది. తాజాగా మరో 11 వేల కోట్ల రూపాయల భారం వేయడానికి విద్యుత్ నియంత్రణ మండలి మరో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ భారమంతా యూనిట్ల రూపంలో డివైడ్ చేసి.. రాబోయే 15నెలలపాటు ట్రూఅప్ చార్జెస్ వసూలు చేస్తారన్నమాట..

**ఏపీ సర్కార్ పై విపక్ష పార్టీల ఫైర్..** ఓవైపు వైసీపీ తప్పులతోనే ఈ భారమని చంద్రబాబు అంటుంటే.. మరోవైపు పెంపునకు నిరసనగా ఆందోళన చేస్తామంటోంది వైసీపీ. కేంద్రంతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసి చార్జీలను తగ్గించాలంటోంది. ఛార్జీల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్, వామ పక్ష పార్టీలు ఇప్పటికే ఆందోళన బాటపట్టాయి. అటు ఫ్రీ సిలిండర్లు ఇటు బాదుడా అంటూ ప్రశ్నిస్తున్నాయి. అయితే చంద్రబాబు నుంచి మాత్రం ఒక హామీ వచ్చింది. గత ప్రభుత్వం మోపిన భారాన్ని తగ్గించలేం గానీ.. రాబోయే 5ఏళు మాత్రం తమ వైపు నుంచి ఎలాంటి వడ్డన ఉండదని భరోసా ఇచ్చారు.

## క్రీడాకారులకు గుడ్ న్యూస్ చెప్పిన

# పీవీ సింధు..

### బ్యాడ్మింటన్ అకాడమీకి భూమిపూజ

**విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి పీవీ సింధు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీవీ సింధు మాట్లాడుతూ.. ఏడాదిలోపు అకాడమీ ప్రారంభించేలా ప్రణాళికలు చేస్తున్నామని, నైపుణ్యం గల క్రీడాకారుల కోసం అకాడమీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.**

విశాఖ తోటగరువులో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి పీవీ సింధు భూమి పూజ చేశారు. కుటుంబ సభ్యులతో పాటు ఆమె భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ సింధు మాట్లాడుతూ.. ఏడాదిలోపు అకాడమీ ప్రారంభించేలా ప్రణాళికలు



చేస్తున్నామని, నైపుణ్యం గల క్రీడాకారుల కోసం అకాడమీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అకాడమీ ఏర్పాటు ప్రభుత్వం అన్ని అనుమతులతో భూమి కేటాయించిందని, అకాడమీకి కేటాయించిన స్థలంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు డిమాండ్ స్థానికుల నుంచి వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ సమస్యను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానన్నారు. గత ప్రభుత్వం 2021 జూన్‌లో పీవీ సింధుకు విశాఖపట్నం రూరల్ మండలం చినగదిలి మండలంలో రెండు ఎకరాలు భూమిని కేటాయించింది. అక్కడ బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు ఈ భూమిని ఇచ్చారు. అక్కడ 73/11,83/5, 6 సర్వే నెంబర్లలో పశుసంవర్ధక శాఖకు చెందిన మూడు ఎకరాల స్థలంలో రెండు ఎకరాలను క్రీడలు, యువజన వ్యవహారాల శాఖకు.. ఒక ఎకరాన్ని వైద్య ఆరోగ్యశాఖకు బదలాయించారు. ఈ మేరకు అప్పుడే రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఆ తర్వాత క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ ఆ రెండు ఎకరాల భూమిని పీవీ సింధు బ్యాడ్మింటన్ అకాడమీ కోసం కేటాయించింది.


## అమరావతిపై చంద్రబాబు సర్కార్

# ఫుల్ ఫోకస్..

### మొట్టమొదటి గ్యాస్ ఇన్సులెటెడ్ సబ్‌స్టేషన్ ప్రారంభం

**రాజధాని ఎక్స్‌ప్రెస్‌కి గేర్లు మార్చేసింది ఏపీలో కూటమి సర్కార్. అమరావతికి కొత్త సొగసులద్దే యజ్ఞాన్ని మరింత వేగవంతం చేసింది. రాజధానికి నిరంతర వెలుగులు ప్రసాదించేలా.. తాళ్లయ్యపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు సీఎం చంద్రబాబు. అటు.. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ విషయంలో ఏర్పడ్డ సందిగ్ధతపై కూడా ఫోకస్ పెట్టి.. కొత్త యాక్షన్ ప్లాన్ షురూ చేసింది ఏపీ మున్సిపల్ మినిస్ట్రీ.**

ఇప్పుడు అరడజనుకు అటూ ఇటూ మాత్రమే నిర్మాణాలున్న అమరావతి.. రాబోయే రోజుల్లో కొత్తకొత్త ఐకానిక్ బిల్డింగ్స్‌తో బిజీయెస్ట్ ప్లేస్‌గా మారబోతోంది. అందుకే.. దానికి తగ్గ మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టింది చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ సర్కార్..





ముఖ్యంగా అమరావతిలో విద్యుత్ సరఫరా విషయంలో కీలక చర్యలు చేపట్టింది. అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యంగా 400/220 కేవీ గ్యాస్ ఇన్సులెటెడ్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు సీఎం చంద్రబాబు. తాళ్లాయపాలెంలో ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రరప్రదేశ్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన ఈ GIS.. రాష్ట్రంలోనే మొట్టమొదటిది. అమరావతికి ఇప్పటివరకూ తాడికొండ సబ్‌స్టేషన్ నుంచి పవర్ సరఫరా అయ్యేది. కానీ.. అమరావతి విస్తరణ తర్వాత రాజధానిలోని అన్ని ప్రాంతాలకు డిమాండ్‌కు సరిపడా విద్యుత్ తాజాగా నిర్మించిన గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ అందజేస్తుంది. తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలతో పాటు గుంటూరు, ఎన్టీయార్ జిల్లాల్లోని పరిశ్రమల అవసరాలు కూడా తీరే ఛాన్సుంది. తాళ్లాయపాలెం GISతో పాటు.. బేతంచర్ల, పెనుగొండ, గోరంట్ల, హంసవరం, మైలవరం.. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 11 సబ్‌స్టేషన్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు సీఎం చంద్రబాబు. 6 వేల 98 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులన్నీ ఏడాదిలోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. గడిచిన ఐదేళ్లలో అమరావతిని ఎడారిగా మార్చేశారని, ఇకపై నెంబర్ వన్ సిటీగా తయారుచేయడానికి కంకణం కట్టుకున్నామని చెప్పారు. అటు.. మున్సిపల్ శాఖమంత్రి నారాయణ సైతం అమరావతి మీద ఫోకస్ పెట్టి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. గతంలో కొన్ని అనుమానాలు, భయాలతో కొందరు రైతులు ల్యాండ్‌పూలింగ్ విషయంలో వెనక్కు తగ్గారు. దీంతో రాజధాని డిజైనింగ్, నిర్మాణాలకు కొంతమేర ఇబ్బంది ఏర్పడింది. ఇప్పుడు మంత్రి నారాయణ స్వయంగా రంగంలో దిగి రైతుల్ని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే విజయవాడలో రైతు అనుమోలు గాంధీ నివాసానికి వెళ్లారు. రాజధాని ఆవశ్యకతను, అందుకోసం ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. టోటల్‌గా అమరావతి 2.0ను స్పీడప్ చేయడానికి చంద్రబాబు అండ్ కో నాన్‌స్టాప్ ఎక్సర్‌సైజ్ కొనసాగుతోందన్నమాట..

## లేటెస్ట్ టెక్నాలజీతో రతన్ టాటా విగ్రహం..

### ఈ యువకుడి టాలెంట్ చూస్తే ఔరా అనాల్సిందే..

అంబేద్కర్ కోనసీమ జిల్లా గాడిలంక గ్రామం విగ్రహాలు తయారు చేయడంలో ప్రసిద్ధి గాంచింది. దేవతా మూర్తులు, స్వతంత్ర సమరయోధులు, ప్రముఖ దేశ నాయకులతో పాటు ఎందరో మహానుభావుల విగ్రహాలను తయారు చేసి అందరు మన్ననలు పొందిన గాడిలంక గ్రామ శిల్పులు నేడు వారసత్వంగా వస్తున్న విగ్రహాల తయారీ వృత్తిని వదిలి ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ వివిధ రంగాల్లో స్థిర పడుతున్నారు.ఈ తరుణంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉద్యోగ ప్రయత్నం చేయకుండా విగ్రహాలు తయారు చేయడమే కుటుంబ వారసత్వంగా భావించి కొత్త టెక్నాలజీతో ఆధునిక పద్ధతిలో విగ్రహాలు తయారు చేస్తూ ఔరా అనిపిస్తున్నాడు గాడిలంక యువకుడు..అతనే పెద్దిరెడ్డి రవీంద్ర..

# గాడిద పాలకు టైమొచ్చింది..

### లీటర్‌కు మైండ్ బ్లాంక్ అయ్యే రేటు.!

సీన్ చూశారుగా..అచ్చం ఇదే తరహాలో తెలుగు రాష్ట్రాల్లో కొంతమందిని ముంచేశాడు.. తమిళనాడులోని తిరునన్‌వేలికి చెందిన ఓ కేటుగాడు. సినిమాలో ఈము పక్షులో పేరుతో కోట్లు కొట్టేస్తే..ఇక్కడ మాత్రం గాడిదల ఫామ్ ఏర్పాటు చేస్తే కోట్లు వస్తాయని కొంతమందిని నమ్మిం చాడు. ఒక్కొక్కరి నుంచి పెట్టుబడి పేరుతో 90 లక్షల వరకు వసూలు చేసి పరారయ్యాడు. వాళు




ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవడంతో లబోదిబోమంటున్న బాధితులు.. ఆదుకోవాలంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. పెట్టుబడి పేరుతో 80 నుంచి వందకోట్లు వరకూ మోసపోయామని వాపోతున్నారు..గాడిదఫామ్ బాధితులు. "కడివెడైననేమి ఖరము పాలు.." అనేది ఎప్పుడో వేమన కాలం నాటి పాత మాట. గంగిగోవు పాలను మించిన డిమాండ్ ఇప్పుడు గాడిదపాలకు ఉంది. గ్రామాలతో పాటు నగరాల్లోనూ వీధుల వెంట తిరుగుతూ గాడిద పాలు అమ్మడం తరచూ కనిపించే దృశ్యమే. ఐదారు స్పూన్ల గాడిద పాలకు..మూడు వందల వరకూ వసూలు చేస్తుంటారు. ఆయాసం, ఉబ్బసం, జలుబు, దగ్గుకు గాడిదపాలు ఔషధంగా పనిచేస్తాయని కొంతమంది నమ్ముతుంటారు. అందుకే వీటికి అంత రేటన్నమాట. గాడిదపాలకు ఉన్న ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని అమాయకులను ముంచేస్తున్నారు..కేటుగాళ్లు. గాడిద పాల వ్యాపారం పేరుతో కర్ణాటక రైతులనుంచి ఇటీవలే కోట్ల రూపాయలు కొట్టేశాడు ఏపీకి చెందిన ఓ కిలాడీ గాడు. సుమారు 200 మంది రైతుల నుంచి ఏకంగా రూ.9 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేశాడు.గాడిద పాల వ్యాపారం సంగతి అటుంచితే..లక్షల పోసి కొన్న గాడిదలను ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు రైతులు. అనంతపురం జిల్లాకు చెందిన నూతలపాటి మురళి అనే వ్యక్తి మూడు నెలల క్రితం జెన్నీ మిల్క్ పేరుతో ఓ సంస్థను ఏర్పాటు చేశాడు. కర్ణాటకలోని హెూస్పేట్‌లో హంగూ, ఆర్భాటాలతో గాడిద పాల వ్యాపారాన్ని ప్రారంభించాడు. గాడిద పాల వ్యాపారం చేస్తూ లక్షలు సంపాదించవచ్చని చుట్టూ జనాన్ని నమ్మించాడు. అయితే ముందుగా తమ సంస్థకు డిపాజిట్ కింద రూ. 3లక్షలు చెల్లించాలని షరతు పెట్టాడు. డిపాజిట్ చేసిన వారికి మూడు గాడిదలు ఇస్తామని చెప్పాడు. వాటిని పెంచి, పోషించి పాలు పితికి ఇస్తే లీటర్‌కు రెండు వేల రూపాయలు చెల్లిస్తానని నమ్మబలికాడు. ఇది నిజమేనని నమ్మిన సుమారు 2వందల మంది రైతులు రూ. 3లక్షల చొప్పున సంస్థకు చెల్లించుకున్నారు. లక్షలు పోసి గాడిదలను తీసుకెళ్లారు. లక్షలు పోసి కొన్న గాడిదలను దట్టంగా మేపిన యజమానులు..తమ నుంచి గాడిద పాలను కొనమని జెన్నీ మిల్క్ సంస్థను కోరటం మొదలు పెట్టారు. అయితే ఇదిగో అదిగో అంటూ దాని సంస్థ నిర్వాహకుడు కాలం వెళ్లదీయటం మొదలు పెట్టాడు తప్ప..ఏ ఒక్కరి నుంచి గ్లాస్ పాలు కూడా కొనలేదు. దీంతో ఎక్కడో తేడా కొట్టిందని అనుమానించిన ఓవ్యక్తి స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయడంతో అసలు బండారం బయటపడింది. అధికారులు జరిపిన తనిఖీలో గాడిద పాల వ్యాపారానికి ఎలాంటి అనుమతులు లేవని బయటపడింది.దీంతో జెన్నీ మిల్క్ సంస్థ కార్యాలయాన్ని సీజ్ చేశారు. అధికారులు సంస్థను మూసేయడంతో దాని నిర్వాహకుడు నూతలపాటి మురళి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. గాడిద పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఎలాంటి రోగాన్నైనా నయం చేస్తాయని, ముఖ్యంగా పిల్లలు, ఆస్తమా బాధితులకు ఔషధంగా గాడిద పాలను ఉపయోగిస్తారని జెన్నీ మిల్క్ సంస్థ మాయమాటలెన్నో చెప్పింది. అంతేగాకుండా సబ్బులు, క్రీములు వంటి వస్తువుల తయారీలో కూడా గాడిద పాలను వినియోగిస్తారని నమ్మించినట్లు తెలిసింది. మూడు ఆడ గాడిదలు, మూడు మగ గాడిదలను ఒక యూనిట్‌గా పేర్కొన్నారు నిర్వాహకులు. చాలా మంది బాధితులు ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో..ఒకటి కంటే ఎక్కువ యూనిట్లు కొన్నట్టు అధికారుల విచారణలో వెల్లడైంది. 20 నుంచి 30 వేల ధర కూడా పలుకని జత గాడిదలను లక్ష రూపాయలకు అంటగట్టాడని తెలుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు. పదుల సంఖ్యలో ఉన్న గాడిదలను ఏం చేసుకోవాలో తెలీక దిక్కులు చూస్తున్నారు. గాడిద పాలకున్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కోట్లు కొట్టేసిన కేటుగాడు రాత్రికే రాత్రే జంప్ అయితే..బాధితులు మాత్రం "పోయాం మోసం" అంటూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు. మరి పరారైన ఆ అడ్డగాడిద పట్టుబడతాడో లేదో చూడాలి.

## కుప్పంలో సైకిల్ స్పీడ్‌కు

# ఫ్యాన్ ఖాళీ.!

**కుప్పం నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అవుతుంది. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడంతో కుప్పం వైసీపీ నాయకులు టీడీపీకి గూటికి చేరుతున్నారు. తాజాగా మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే.**

కుప్పం నియోజకవర్గం టీడీపీ అధినేత చంద్రబాబు ఇలాకా అన్న సంగతి తెలిసిందే.. 1989 నుంచి కుప్పంలో ఇప్పటి దాకా ఓటమి ఎరగని నేతగా చంద్రబాబు



కొనసాగుతున్నారు. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత కుప్పంలో టీడీపీ పని అయిపోయిందన్న ప్రచారాన్ని పెద్ద ఎత్తున జనంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేసిన వైసీపీ ఇప్పుడు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. 2024 ఎన్నికలు జరిగిన నాలుగు నెలల లోపే వైసీపీ ప్రాబల్యం తగ్గపోతుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో దూకుడును ప్రదర్శించి 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు వై నాట్ 175 అనే నినాదం వైసీపీ ఎత్తుకుంది. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపీపీలను, కుప్పం మున్సిపాలిటీని సొంతం చేసుకున్న వైసీపీకి రాష్ట్రంలో జరిగిన అధికార మార్పు నాలుగు నెలల్లోనే కుప్పంలో సీన్ రివర్స్ అయ్యేందుకు కారణమైంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తిరుగులేని మెజారిటీని సాధించడం సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టడంతో కుప్పంలో వైసీపీ అని చెప్పుకునేందుకు లీడర్లు ముందుకు రావడం లేదు. కొందరు అజ్ఞాతంలోకి వెళితే మరికొందరు పార్టీ కండువా మార్చాల్సి వచ్చింది. మరికొందరిపై కేసులు నమోదు కావడంతో జైలుకు వెళ్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇలా కుప్పంలో వైసీపీ ఖాళీ కాగా మిగిలిన మరికొందరు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకోవడంతో కుప్పం ఇలాకాలో చంద్రబాబుకు మరోసారి తిరుగు లేదని తేలిపోయింది. కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ సీఎం చంద్రబాబును కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ పదవికి కూడా రాజీనామా చేసిన సుధీర్ భవిష్యత్తుకు చంద్రబాబు భరోసా కూడా ఇచ్చారని తెలిసింది. దీంతో మరికొందరు ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీలోని మరికొందరు నేతలు టీడీపీలో చేరుతున్నారు. చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న కుప్పం వైసీపీ ఇంఛార్జ్ ఎమ్మెల్సీ భరత్ నియోజకవర్గానికి రాకపోవడంతో పార్టీ కేడర్ ఆందోళనలో ఉంది.

# చంద్రబాబు నాయకత్వంలో పంచాయతీల బలోపేతానికి కృషి

**(మొదటిపేజి తరువాయి)** ఇవ్వాలి. పంచాయతీలకు నిధులు ఎక్కువ కావాలి. స్వయం పోషక పంచా యతీలుగా ఎదగాలి. 12,900 పంచాయతీల్లో నిధులను గత ప్ర భుత్వం వాడు కుంది. ఇతర అవస రాలకు రూ.8,629 కోట్లు మళ్లిం చేశారు. ఈ అంశాలను సీఎం, ఆర్థిక శాఖ దృష్టికి తీసుకెళ్తా. మరో నెలలో రూ.750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబో తున్నాయి. ప్రధాని మోదీ కూడా గ్రా మీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ప్రభుత్వం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. సరిచేయడానికి చంద్రబాబు అనుభవం కీలకంగా మారింది. పంచాయతీలను బలోపేతం చేసేందుకు చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నాం. గ్రా మ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి పెట్టుకుంది. ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా గ్రామ వాలంటీర్ల అంశమే లేదు. అసలు ఉద్యోగాల్లోనే లేరంటే..రద్దు అనే అంశం ఎక్కడుంది? జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తాం.చెరువుల్లో పూడికలు తీసి, నీరు కలుషితం కాకుండా చూడాలి.పంచాయతీరాజ్ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించేలా చర్యలు తీసుకుంటాం" అని పవన్ వెల్లడించారు.

### కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలి

## ప్రజల భాగస్వామ్యంతోనే...

# సుపరిపాలన : కర్లపాటి

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 07 సూర్య న్యూస్** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%వా% ప్రకారం ప్రతి పట్టణ స్థానిక సంస్థ (ULB)లో వార్డు కమిటీలను విదిగా ఏర్పాటు



చేయాలని, దానికి అనుబంధం గా రాష్ట్ర ప్రభుత్వం %+వా చీశీ 58 హీవా ం ఖణ%, తేదీ 10.02.2010, %ూూా% మునిసిపాలిటీలు (రాజ్యాంగం సమావేశాల నిర్వహణ అధికారాలు మరియు వార్డు కమిటీలు ఏరియా సభలు మరియు వార్డు సభల విధులు) నియమాలు, 2010. రూల్ 3 (1)లో నిర్దేశించినప్పటికి మున్సిపాలిటీలలో ఆమలు కాకపోవటం దురదృష్టకరమని కర్లపాటి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు అన్నారు గురువారం జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ రామ్మోహన రావు కు వార్డు కమిటీల ఏర్పాటు కై వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కౌన్సిల్ మొదటి సమావేశం నుండి మూడు నెలల లోపు ప్రతి మున్సిపల్ వార్డుకు ఒక వార్డ్ కమిటి ఏర్పాటు చేయాల్సి ఉండగా నేటికి అమలుకు నోచుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కు మున్సిపల్ శాఖ మాత్యులు పి.నారాయణకు మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు మెరుగైన పాలనను నిర్ధారించడానికి ఈ విషయంపై చర్య తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంచడానికి ఈ కమిటీలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో టాక్స్ ప్లేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి రాయపూడి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల మరియు రెవెన్యూ వారి చొరవతో గ్రామంలో

# సీసీటీవీ కెమెరా ఏర్పాటు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 07 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలంలో గత కొన్ని రోజులుగా ఫ్లెక్సీల వివాదం తలెత్తిన నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం



కాంద్రపాడు గ్రామంలో పోలీస్ మరియు రెవెన్యూ వారి ఆధ్వర్యంలో సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా చందర్లపాడు మండల పోలీస్ మరియు రెవెన్యూ వారు మాట్లాడుతూ పల్లె వాతావరణం లో రాజకీయ కక్షలకు తావు లేకుండా శాంతిభద్రతలు నెలకొల్పే విధంగా నడుచుకోవాలని సూచించారు.చట్టాలను అధిగమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే బైండోవర్ కేసులు సైతం నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

## కార్మికులకు దుస్తులు, కాస్మోటిక్స్ పంపిణీ



**రాయదుర్గం నవంబర్ 06 సూర్య న్యూస్** పురపాలక సంఘం పనిచేస్తున్న రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, సబ్బులు గురువారం రాయదుర్గం రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోరాల శిల్ప అధ్యక్షతన పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు యూనిఫారంలో సభ్యులు తదితర కాస్మోర్టిక్స్‌ను అందించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు శారద పద్మజ. కోఆప్షన్ మెంబర్ నజీర్. వార్డు ఇంచార్జ్ బషీర్. శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర యాదవ్. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మైలవరంలో విద్యుత్ ఉపకేంద్రాన్ని వర్చువల్‌గా

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 07 సూర్య న్యూస్** విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణంతో నాణ్యమైన విద్యుత్తు సరఫరా పాల్గొన్న జిల్లా ఇంచార్జి కలెక్టర్ నిధి మీనా మైలవరం పట్టణ



ప్రాంత విద్యుత్తు వినియోగ దారులకు నిరంతరం అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించాలనే ప్రధాన లక్ష్యంతో విద్యుత్ ఉపకేంద్రాన్ని నిర్మించినట్లు మైలవరం శాననసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలో నిర్మించిన 132/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గురువారం తాళ్లాయపాలెం నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ నిధి మీనా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ట్రాన్స్ కో అధికారులు పాల్గొన్నారు.మైలవరంలో నిర్మించిన 132-33 కె.వి విద్యుత్తు ఉప కేంద్రాన్ని 2018లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే రూ.25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించారు. 2019 ఎన్నికలకు ముందే దాదాపు 80 శాతం పనులు పూర్తి కాగా, గత ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేయలేదు. తిరిగి ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సబ్ స్టేషన్ పనులను పూర్తి చేశారు. దీనివల్ల మైలవరం, జి.కొండూరు మండలాల్లో 2 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుంది.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుచూపుతో ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుతో లో-ఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు ట్రాన్స్ కో అధికారులు ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 15, లక్షల సిసి రోడ్లకు భూమి పూజ

### వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 07 సూర్య న్యూస్** మండలంలోని మారుమూల గ్రామమైన దేగులపాడు గ్రామంలో 15 లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు నిర్మాణాలకు గురువారం వైసీపీ మండల కన్వీనర్ దేగల పాడు జూటూరు మారయ్య భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ ఎంపీపీ గ్రాంటు 15 లక్షల రూపాయలతో గ్రామ ప్రధాన వీధి నుండి పోతప్పకట్ట దేవాలయం వరకు సీ సి రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో మరిన్ని గ్రామంలో మరికొన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సిసి రోడ్డు నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను సూచించారు. క్వాలిటీ కంకర క్వాలిటీ ఇసుక క్వాలిటీ సిమెంట్ కచ్చితంగా నిర్మాణాలకు వాడాలని తేల్చి చెప్పారు.





అలాగే మండలంలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మొదటగా సిసి రోడ్డునిర్మాణ పనులకు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు జూటూరు లాల్ స్వామి, మాజీ నీటి సంఘం నాయకులు జూటూరులింగన్న, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### హెరిటేజ్ మిల్క్ డైరీ ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర



**హిందూపురం నవంబర్ 07సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని చైతన్య నగర్ లో త్యాగరాజు నగర్ ఆటో స్టాండ్ దగ్గర హెరిటేజ్ మిల్క్ డైరీ స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర ప్రారంభించారు. హెరిటేజ్ మిల్క్ డైరీ యజమాని నాగరాజు ఆహ్వానం మేరకు డాక్టర్ సురేంద్ర హాజరై పాల డైరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున,రమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ గా మారిన ఎంపీడీవో కార్యాలయం..!

**రాయదుర్గం నవంబర్ 06 సూర్య న్యూస్** గ్రామీణ సమస్యల పరిష్కారం కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించి ఉన్న మండల ప్రజా కార్యాలయానికి పార్కింగ్




విద్దూరంగా మారింది గురువారం రాయదుర్గం పట్టణంలోని మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అయితే ఈ సమావేశానికి ప్రవేశం కొరకు భవనంలో వెళ్లడానికి ప్రజా సంఘ నాయకులు కు ఇబ్బందిగా కలిగింది. స్థానిక ఎంపీడీవో కొండన్న వాహనం కార్యాలయం ముందు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అడ్డంగా పెట్టడంతో ప్రజా సంఘ నాయకులు ప్రజలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. గ్రామీణ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం సర్వసాధారణమే అయితే కార్యాలయానికి వెళ్లడానికి ప్రజా ప్రతినిధులు ప్రజలు సమావేశం వెళ్లడానికి పార్కింగ్ ఉండడంతో తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి నెలకొంది

## డిఎఫ్ఓగా సాయి రాజేష్ బాధ్యతలు స్వీకరణ

**కాకినాడ బ్యూరో నవంబర్ 07సూర్య న్యూస్** కాకినాడ జిల్లా అగ్నిమాపక అధికారి (డిఎఫ్ఓ)గా పి వెంకట సాయి రాజేష్ గురువారం నగరంలో ఉన్న జిల్లా అగ్నిమాపక



కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళంకు చెందిన ఆయన 2022బ్యాచ్ గ్రూపు-1 అధికారిగా రాష్ట్ర అగ్నిమాపక శాఖకు ఎంపికయ్యారు. పదవ తరగతి వరకు శ్రీకాకుళంలో ఇంటర్మీడియట్, బిటెక్ హైదరాబాద్లో చదివానని గ్రూపు-1ఎంపిక అనంతరం సత్తెనపల్లి, విశాఖపట్నంలలో శిక్షణ పొందానని డిఎఫ్ఓ తెలిపారు. ఇదే తన తొలి పోస్టింగ్ అని అన్నారు. జిల్లాలోని ఏడు అగ్నిమాపక కేంద్రాలలోని అధికారులు, సిబ్బంది సహకారంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు. సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తల్లిదండ్రులు, సోదరునితో కలిసి కార్యాలయంకు వచ్చిన డిఎఫ్ఓ సాయి రాజేష్ కు ఎడిఎఫ్ఓలు వి సుబ్బారావు, యేసుబాబు, కొమర రాముడు సూపరింటెండెంట్ జిఎస్ఎ వినాయక్ కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్, జేసీ, డీఆర్వోలను డీఎఫ్ఓ రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## అడ్డంకులు తొలగి అభివృద్ధికి అడుగు

### అభివృద్ధిలో తగ్గేదే లేదంటున్న గుమ్మారు ఈశ్వర్

**పామిడి నవంబర్ 07 సూర్య న్యూస్** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం మరియు మండల ఇన్చార్జి



ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీలో అడ్డంకులు తొలగి అభి వృద్ధికి బాటలు వేయాలని ఉద్దేశంతోనే పట్టణంలో ఆముదాల వీధిలో గత 40 సంవత్సరాల నుండి డ్రైనేజీ సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే దీన్ని గమనించిన మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు గురువారం ఆర్ఆర్ రమేష్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కొట్టంమాలిక్ ఈవో గోపాల్ డ్రైనేజ్ సి సి రొడ్డు కల్వర్టు పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. అనంతరం పలు నాయకులు మాట్లాడుతూ పామిడి పట్టణంలో కనివిని ఎరుగుల రీతిలో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే ఈవో గోపాల్ ఎక్కడ ఎవరికి భయపడకుండా గుమ్మనూరు జయరాం ఈశ్వర్ ఆదేశాల మేరకు అభివృద్ధి చేసే దాంట్లో తగ్గేదే లేదంటూ ప్రజల కోసం ఏ పని చేయడానికి అయినా గుమ్మనూరు ఈశ్వర్ ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఏ పనైనా చేయండి ఆదేశాలు జారీ చేసిన వెంటనే ఆర్ఆర్ రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్ని విధాల సహకరిస్తూ ముందుకు సాగుతూ అభివృద్ధి చేసి ముందుకు సాగుతున్న రాబోయే రోజుల్లో పామిడి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ఏమాత్రం వెనుకాడమని తెలియజేశారు ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి సిసి రోడ్డు గానీ కలవట గాని డ్రైనేజీ సమస్య గాని గత 40 సంవత్సరాలు నుండి ఇక్కడ ఏమాత్రం రహదారి లేకుండా ఉన్నప్పుడు ఎన్నికల సమయంలో అక్కడ ఉర్దూ స్కూల్ సంబంధించిన విద్యార్థులు ఉపాధ్యాయులు కాలనీవాసులు మాకు సౌకర్యాలు లేవని చెప్పిన వెంటనే ఎమ్మెల్యే మీకు ఖచ్చితంగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు అందులో భాగంగానే పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వంలో నిర్లక్ష్య ధోరణి

### -ఎంపీటీసీ రామాంజనేయులు

**రాయదుర్గం నవంబర్ 06 సూర్య న్యూస్** మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గురువారం రాయంపల్లి ఎంపీటీసీ సభ్యులు రామాంజనేయులు ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో ప్రజా పరిపాలనపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని మండిపడ్డారు. మండల విద్యాధికారి నాగమణి మండలంలోని విద్యా కమిటీలు నిర్వహించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ తమకు అనుకూలంగా ఉన్నవారిని కమిటీలు ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా తమ విధులు నిర్వహిస్తూ





ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు మండిపడ్డారు.విద్యా కమిటీ చైర్మన్ ల తో కలిసి ఎంఈఓ నాగమణి తమకు అనుకూలంగా పరిపాలన కొనసాగిస్తూ ప్రభుత్వ నుండి వచ్చే నిధులను విద్యాశాఖకు అందకుండా దుర్యోగం పాలు చేస్తుందని విమర్శించారు.ఈ సమావేశంలో ఎంపీపీ విద్యాపతి ఎంపీడీవో కొండన్న, తాసిల్దార్ నాగరాజు, ఎంఈఓ నాగమణి గ హౌసింగ్ అధికారి కృష్ణ నాయక్, రంగస్వామి, మహాత్మా గాంధీ ఎస్ విజయభారతి ఏపీవో ఆర్టికల్చర్ ఎంపీపీ విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

# కనకదాస జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### హొళగుంద మండల మాదాసి/మాదారి కురువ సంఘం డిమాండ్

**హొళగుంద నవంబర్ 07 సూర్య న్యూస్:** కురువల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాసు జయంతి మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మండల మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ఈరలింగేశ్వర ఫర్టిలైజర్ షాపునందు మండల కురువ సంఘం నాయకులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తాలూకా ప్రధాన కార్యదర్శి పెద్దహ్యేట మల్లయ్య, కనక శ్రీ యూత్ సభ్యులు ఎస్కే.గిరి, మండల మాదాసి కురువ సంఘం అధ్యక్షులు కె.పంపాపతి తదితరులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము కురువల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాసు జయంతి మహోత్సవాన్ని ఈనెల 18వ తేదీన అధికారికంగా నిర్వహించి భక్త కనకదాసు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యక్రమంగా కర్నూలు జిల్లాలోనే నిర్వహించాలని అలాగే అన్నీ ప్రభుత్వ కార్యాలయాలలో మరియు సంస్థలలో కనకదాసు జయంతిని ఒక పండుగలా జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా కనకదాసు జయంతిని




పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇతర సంస్థలకు సెలవు దినంగా ప్రకటించి ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీ భక్త కనకదాసు భవనము మ్యూజియం విద్యాసంస్థలను కర్నూలు జిల్లాలో మరియు ఆంధ్రప్రదేశ్ లోని ఆయా ప్రత్యేక నగరాలలో ఏర్పాటు చేసి కురువలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కోకిలతోట శేషప్ప,బసవ, చిన్నహేట మాజీ సర్పంచ్ వీరభద్రప్ప, మండల మాదాసి కురువ సంఘం సహాయ కార్యదర్శి గాదిలింగ, మండల కురువ సంఘం ఉపాధ్యక్షులు రవి, సలహాదారుడు డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి మైలారి జాతీయ సంఘోలి రాయన్న సంఘం ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి మంజునాథ్ కమిటీ సభ్యులు గోపాల్ ,సిద్దప్ప, నేరేగల్లప్ప, ఆలూరు తాలూకా మరియు మండల కమిటీ సభ్యులు కురువ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 08 నవంబర్, 2024

### యువత పొగాకు మత్తు పానీయాలకు
# దూరంగా ఉండాలి! డాక్టర్ సౌజన్య

**గోపాలపురం నవంబర్ 07 సూర్య న్యూస్:** యువత మత్తుపానీయాలకు, పొగాకు దూరంగా ఉండాలని, శారీరక వ్యాయామం, చేయాలి అని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్





బంటు సౌజన్య తెలిపారు. గురువారంమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్దాపురంలో ప్రధానోపాధ్యాయులు కాకి. పోసియ్య అధ్యక్షతన "జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం", ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బంటు సౌజన్య మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి పొగాకు, మద్యం, జంక్ ఫుడ్, ఊబకాయం, వయస్సు సంబంధిత వారసత్వం, అదనపు సూర్యరశ్మి మొదలగు వాటి వలన క్యాన్సర్ వస్తుందని అన్నారు. క్యాన్సర్లో నోటి క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్, జీర్ణాశయ కేన్సర్, లంగ్ క్యాన్సర్, బెస్ట్ క్యాన్సర్, బోన్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, బ్రెయిన్ ట్యూమర్, బ్లడ్ క్యాన్సర్ పలు రకాలు ఉన్నాయని అన్నారు. క్యాన్సర్ రాకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పని వైద్య పరీక్షలతో క్యాన్సర్ దూరం చేయవచ్చునని, ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం, ఆకుకూరలు, పప్పు దినుసులు, ఆహారం తీసుకోవాలని, నేటి యువత పొగాకు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, శారీరక వ్యాయామం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. భూక్య జ్యోతి, ఆశ వర్కర్లు ధనలక్ష్మి, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు సనపల రాజశేఖర్, జగతా శ్రీనివాస్, సీఆర్పీ కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పై కనీస
# అవగాహన ఉండాలి

**డాక్టర్ దుర్గా దేవి, డాక్టర్ విజయలక్ష్మి**

**బిక్కవోలు నవంబర్ 07సూర్య న్యూస్** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కొంకుదురు








ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ దుర్గాదేవి డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ హెల్త్ వెల్నెస్ సెంటర్లలలోనూ మరియు సబ్ సెంటర్ నందు అందరికీ క్యాన్సర్ పై అవగాహన కల్పించే నిమిత్తం మండలంలోని ప్రతిచోట ఈ కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించుటం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని అందుకే ఇంటి వద్దనే 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ముందస్తు పరీక్షలు క్యాన్సర్ నుండి రక్షణ సందేహించకండి నిర్లక్ష్యం చేయకండి ఆలస్యం చేయకండి అనే నినాదాలతో పీహెచ్సీ నుండి సబ్ సెంటర్ల పరిధిలో వెల్నెస్ సెంటర్లో నందు ర్యాలీ చేసి అవగాహన కల్పించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రల సిబ్బంది సూపర్వైజర్లు ఎంపీహెచ్ఏ ఎంఎల్ఎఫ్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర104 ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలి


**కాకినాడ బ్యూరో నవంబర్ 07సూర్య న్యూస్** మన రాష్ట్ర 104 ఉద్యోగులను సమస్యలను పరిష్కరించి 104 వైద్య సేవలను పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ ద్వారా వైద్య సేవలు అందించాలని తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కరప



మండలం ఎం ఆర్ ఒ ఎన్. సత్యనారాయణ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించటం చాక కష్టం అవుతుంది అని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలి ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని 104ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం త్రిమూర్తులు ఉప అధ్యక్షురాలు వి ఇందుమతి రామకృష్ణ ,దేవ కలేశా ,శ్రీకాంత్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి నవంబర్ 07 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డులో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆశ్రమంలో దూదుకూరి నారాయణమ్మ కార్తీక మాస



సందర్భంగ ఆశ్రమంలో వారికి అన్నదానం చెయ్యాలని అనుకున్నారు. అనుకున్నట్టుగఆమె కుమారుడు దూదుకూరి మనోహర్ నాయుడు, కోడలు సువర్ణ, వారి పిల్లలు రవీంద్ర, వంశీ కుటుంబముతో కలిసి భోజనాలు ఏర్పాటు చేసుకొని అగాపే ఆశ్రమంలో అన్నదానం చేశారు. వారితోపాటు బంధుమిత్రులు స్నేహితులు శ్రీనివాస్ రెడ్డి, చోట్టు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సరైన కారణంగా లేకుండా రోడ్డు పై తిరగడం నేరం: డి ఎస్ పి మహేష్

**హిందూపురం నవంబర్ 07సూర్య న్యూస్** సరైన కారణం లేకుండా రాత్రి 10 గంటల తర్వాత రోడ్లపై తిరగరాదు అని హిందూపురం పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 11 నుంచి అమలు శాంతి భద్రతలపరిరక్షణకు వ్యాపారులు ప్రజలు సహకరించాలని హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్ పేర్కొన్నారు. జిల్లా ఎ స్పీ వి రత్న ఐపిఎస్ ఆదేశాల మేరకుశాంతి భద్రతల పరిరక్షణ కోసం పట్టణంలో కొన్ని కీలకనిర్ణయాలుతీసుకుంటున్నట్లు హిందూపురం డి.ఎస్.పి తెలిపారు. గురువారం తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి ఐ లు ఆంజనేయులు, కరీం, రాజగోపాల్ నాయుడు లతో కలిసి డిఎస్పీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాలను నియంత్రించాలన్న లక్ష్యంతో హిందూపురం సర్కిల్ పరిధిలో రాత్రి 10 గంటల తర్వాత సరైన కారణం లేకుండా ఎవరు రోడ్లపై తిరగరాదన్నారు. ఈనెల 11 నుంచి ఈ నిబంధనను అమలు



చేస్తున్నామని హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన కమర్షియల్ షాపులు ప్రతిరోజు రాత్రి10 గంటలకల్లా బంద్ చేయాలన్నారు. అత్యవసర సేవలకు సంబంధించిన హాస్పిటళ్లు, మందుల షాపులు వంటి వాటికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ప్రభుత్వ అనుమతి ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లు మాత్రమే రాత్రి 11 గంటల దాకా నిర్వహించుకోవచ్చన్నారు. ముఖ్యంగా రహ్మతపూర్, ముక్కడిపేట, హస్నాబాద్ వంటి ప్రాంతాల్లో రాత్రి 12 గంటల దాకా షాపుల్లో సిగరెట్లు, గుట్కా అమ్ముతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. అలాంటి షాపుల నిర్వాహకులు ఈనెల 11 రాత్రి నుంచిఇలాంటి కారణం లేకుండా రోడ్డు పై తిరిగితే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సైలెన్సర్స్ తీసేసినటువంటి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. పట్టణంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించాలని డిఎస్పి మహేష్ విజ్ఞప్తి చేశారు.

### అగ్రవర్ణాల చేతిలో ఉన్న అసైన్డ్ భూములను
# దళితులకు ఇప్పించండి

**పత్తికొండ ఆర్డిఓను కోరిన ఎమ్మార్పీఎస్ గాది లింగ మాదిగ**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 07 సూర్య న్యూస్** పత్తికొండ డివిజన్లో ప్రభుత్వం దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములు అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నాయని వాటిని తిరిగి



దళితులకు ఇప్పించండి ఎంఆర్పిఎస్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాజులింగ మాదిగ, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయకులు గురువారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాది లింగ మాట్లాడుతూ దళితులు బ్రతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసలకు చాలా చోట్ల వెళ్లారని అయితే ఇదే అదునుగా భావించిన పెత్తందారులు దళితుల అసైన్డ్ పొలాలను ఆక్రమించుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చాలామంది దళితులు వారి వద్ద తిరిగి పొలాలను లాక్కునేందుకు చేతకాక చాలా చోట్ల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని దళితుల భూములను తిరిగి దళితులకు ఇప్పించాలని కోరారు. జస్టిస్ పుల్లయ్య కమిటీ సిఫారసు మేరకు దళితులభూములు సీలింగ్ భూములు వేరే వారికి చెల్లమన్నారు. అనంతరం పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ ను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డివిజన్ నాయకులు సుధాకర్ మాదిగ, మండల నాయకులు హరి మాదిగ, హాలహర్వి మండల నాయకులు మహేష్ మాదిగ, మల్లీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కళ్ళజోళ్ళు పంపిణీ

**కాకినాడ బ్యూరో నవంబర్ 07సూర్య న్యూస్** స్థానిక రామారావుపేటలోని లయన్స్ క్లబ్ హాలులో బాదం బాలకృష్ణ క్లాత్ మరియు గ్లాస్ ప్రాజెక్ట్స్ ద్వారా 78 మంది పేదలకు



ఉచితంగా కళ్ళజోళ్ళను విశ్రాంత ఎన్ హెచ్ సీపీ ఇడి సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సత్యనారాయణ మాట్లాడుతు పేదలకు తన చేతులమీదుగా సహాయం అందజేయడం చాల ఆనందంగా ఉందనీ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని భగవంతుడు చెబుతున్నారన్నారు. అదే పని ఈ క్లాత్, ఐ గ్లాస్ ప్రాజెక్టు ద్వారా లయన్స్ క్లబ్ కాకినాడ చేస్తునందుకు చాల ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ప్రజలందరూ సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్మన్ బాదం బాలకృష్ణ, ఛైర్మన్ జివిల్ జగన్నాధ రావు, మేడిశెట్టి వెంకటరమణ, పులవర్తి సీతారామ మూర్తి, డి రామసుబ్రహ్మణ్యం, నేరెళ్ళ మురళి, బాదం కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ భూముల కబ్జా...మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు..!

**రాయదుర్గం నవంబర్ 06 సూర్య న్యూస్** పట్టణ శివారు ప్రాంతంలోని బీటీపీ లేఅవుట్ సమీపంలో కొంతమంది తక్కువ ధరలకే భూమిని విక్రయించి సమీపంలోని సర్వే నంబర్



28 లో అక్రమంగా కొండలను కూడా జెసిబి సహకారంతో గుండాలను రాళ్లను మట్టిని తొలగిస్తూ భూమిని కబ్జా చేస్తున్న వైన్యం వెలుగులోనికి వచ్చింది. ఇటీవల సర్వే నంబర్ 28 లో ఓ యజమాని నుండి రెండు ఎకరాల 80 సెంట్లు భూమిని విక్రయించినట్లు భూమి యజమాని తెలిపారు. దీన్నే ఆసరాగా తీసుకొని కొండ సమీపంలోని రాళ్లను తొలగిస్తూ మట్టిని యదెచ్చగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు మామూలు మత్తులో నిర్లక్ష్య వివారిని ధోరణిస్తున్నట్లు, అవలంబిస్తున్నారని స్థానికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.

### యం పి యు పి స్కూల్ లో
# సివి రామన్ జయంతి

**తాళ్ళపూడి నవంబర్ 07 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో గురువారం భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సి వి రామన్ జయంతి నిర్వహించినట్లు పాఠశాల





ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు రామన్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు ప్రధానోపాధ్యాయులు దుర్గారావు రామన్ గురించి వివరిస్తూరామన్ భారత దేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త ఈయన తమిళనాడులోని తిరువనకావల్ అనే గ్రామంలో 1887 నవంబర్ 7న అమ్మమ్మ వారి ఇంట జన్మించాడు విశాఖపట్నంలో కొంతకాలం చదువుకున్నారు ఫైనాన్సు డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సంపాదించాడు బదిలీల్లో కలకత్తా చేరాడు కలకత్తాలో ఇండియన్ సైన్స్ అసోసియేషన్ కు రోజూ వెళ్లి పరిశోధనలు చేసేవాడు రామన్ ఆసక్తిని గమనించిన కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ అశుతోష్ ముఖర్జీ రామన్ ను సైన్స్ పరిశోధనలకు పూర్తికాలం ఉపయోగించుకోవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాశారు బ్రిటిష్ ప్రభత్వం అంగీకరించలేదు. రామన్ ఉద్యోగానికి రాజీనామా చేసి పరిశోధనలు కొనసాగించాడు రామన్ ఎఫెక్ట్ ని కనుగొన్నారు తన పరిశోధనా ఫలితాన్ని 1928 ఫిబ్రవరి 28న ధ్రువపరచుకున్నాడు ఈయన గౌరవార్థం 1987 నుండి ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే ను జరుపుతున్నారు1930లో నోబెల్ బహుమతి పొందాడు. 1954లో భారతరత్న పొందారు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆల్బర్ట్ ఐనస్టీన్ ఈయన సిద్ధాంతాన్ని గొప్పదని చెప్పాడు. భారత ప్రభుత్వం బెంగళూరులో ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ సంస్థను, రామన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ను స్థాపించింది1957లో అంతర్జాతీయ లెనిన్ బహుమతిని కూడా పొందారు. 1970 నవంబర్ 21న మరణించారు అని చెప్పారు విద్యార్థులు కూడా భౌతిక శాస్త్రం పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు.

### పత్తికొండలో సబ్ కోర్టును
# ఏర్పాటు చేయాలి

**నంద్యాలలో న్యాయశాఖ మంత్రి ఫరూక్ ను కలిసిన న్యాయవాదులు**

**పత్తికొండ నవంబర్ 07 సూర్య న్యూస్** కర్నూలు జిల్లాలో వెనుకబడిన పత్తికొండ పట్టణంలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని పత్తికొండ న్యాయవాదులు కోరారు. గురువారం నంద్యాలలో



న్యాయశాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ మరియు పత్తికొండ న్యాయవాదులు కలిశారు. పత్తికొండ డివిజన్ హెడ్ క్వార్టర్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే ద్వారా న్యాయవాదులు వినతిపత్రం అందించారు. పత్తికొండ డివిజన్ ఏర్పడి ఐదు సంవత్సరాలు కావస్తున్నా పత్తికొండలో అప్పటి వైసిపి ప్రభుత్వం సబ్ కోర్టు ఏర్పాటు చేయలేదని న్యాయవాదులు ఎమ్మెల్యే కెఈ. శ్యామ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్కుమార్ ఈరోజు న్యాయశాఖ మంత్రి ఫరూక్ గారిని కలిసి పత్తికొండ డివిజన్ హెడ్క్వార్టర్ లో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. దానికి న్యాయశాఖ మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పత్తికొండలో సబ్ కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు రంగస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ బార్ అసోసియేషన్ సభ్యులు, శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎస్సీ కులాల రిజర్వేషన్ అమలు చేయాలి

**మణుగూరు నవంబర్ 07 సూర్య న్యూస్:** ఎస్సీ కులాల రిజర్వేషన్ అమలు చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల






పోరాట సమితి మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ రాఘవరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులుబొమ్మెర శ్రీనివాస్ పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలగించిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థానిక రిజర్వేషన్లు తిరిగి అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ కులాల జనాభా పెరిగినందున ఎస్సీ రిజర్వేషన్ 20 శాతం పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల జడ్పిటిసి ఎంపిటిసి రిజర్వేషన్ తొలగించడం వల్ల తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టి పెట్టి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నూతన రెవెన్యూ చట్టం తీసుకురావడం వల్ల ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రైతులకు పంట రుణాలు పొందే అవకాశం లేకుండా చేశారన్నారు. నూతన పంచాయితీ రాజ్ చట్టం తీసుకురావడం వల్ల జెడ్పిటిసి, ఎంపీటీసీ రిజర్వేషన్లు కోల్పోయినారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతలో ఇల్లు లేని పేదలు అధికంగా ఎస్సి కులాలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎస్సీ రైతుల సాగు భూములకు, పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను ప్రజాపాలన ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, జిమ్మిడి సదలమ్మ, మహిళ జిల్లా కన్వీనర్ నీలం పార్వతి, రాష్ట్ర నాయకులు కండే రాములు, ఇనుముల వెంకటేశ్వర్లు, నైనారపు నాగేశ్వరరావు, బోయిల్లా నరసింహారావు, సింగరేణి ఉద్యోగుల సంఘం కాజీపేట కృష్ణ, ఎస్సీ ఎస్టీ వైస్ ప్రెసిడెంట్ శనిగారపు కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామ్మూర్తి, తెల బిక్షపతి, లింగంపల్లి రమేష్, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ మద్దెల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# పత్తికొండకు నిధులు తీసుకురండి

**నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు బోయ**



**పత్తికొండ నవంబర్ 07సూర్య న్యూస్** నియోజకవర్గ అభివృద్ధి మరియు సాధికారత కోసం తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు పత్తికొండ యువత మరియు పత్తికొండ నియోజకవర్గ ప్రజల తరుపున పత్తికొండ కాంగ్రెస్ కమిటీ ద్వారా లేఖ రాశారు.పత్తికొండ నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన యువత కోసం ఉచిత డీఎస్సీ కోచింగ్, బాలికల, బాలుర వసతి గృహాలు, అన్న క్యాంటీన్, త్రాగునీటి సమస్య, తుగ్గలి మండలంలో మోడల్ స్కూల్, లక్కసాగరం లో హై స్కూల్, పత్తికొండ లో వాల్మీకి భవన్, డాక్టర్ల కొరత పైన చర్యలు తీసుకోవాలని కోరారు అలానే దీర్ఘకాలికంగా వలసల నివారణ కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తీరణ మరియు నిర్మాణాలు, చెరువులను పిల్ల కాలువలు ద్వారా నింపడం, ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీ, నియోజకవర్గానికి కార్పస్ నిధులు, నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వృత్తి విద్యా కోర్సులు, మద్దతు ధర కోసం రియల్ టైమ్ మార్కెట్లు, టమోటా ప్రాసెసింగ్ యూనిట్, ఆటోమొబైల్ అసెంబ్లింగ్ యూనిట్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లాంటి వాటి కోసం ఈ నెల 11న నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గం తరుపున ప్రభుత్వాన్ని కోరాలని వీటిపైన నిబద్ధతతో కృషి చేయాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తాం అని లేఖ ద్వారా తెలియజేసారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాచౌడప్ప ను ఆర్థికంగా ఆదుకోన్న టెంపుల్ చెర్మన్ రమానందన్

**హిందూపురం నవంబర్ 07 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండలం గలిబిపల్లి గ్రామానికి చెందిన బలిజ చౌడప్ప గత రెండు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉన్నాడని సూర్య దినపత్రిక ద్వారా తెల్సుకొన్న లేపాక్షి ఆలయ చైర్మన్ గురువారం గలిబి పల్లి గ్రామానికి చేరుకొని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆలయ చైర్మన్ రామానంద్ మాట్లాడుతూ



భవిష్యత్తులో కూడా ఏమైనా అవసరమైతే ఆర్థికంగా ఆదుకుంటానని ఆయన తెలియజేశాడు. ఆలయ చైర్మన్ రమా నందన్ గలిబిపల్లి గ్రామంలోని నరసింహ స్వామి ఆలయానికి తన వంతుగా 4 లక్షల రూపాయలు పైచిలుకు ఆర్థికంగా అందజేయడం జరిగింది అన్నారు. ఇవే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో ఆలయాల అభివృద్ధికి సహకరించడం జరిగింది. తమకు ఆర్థికంగా ఆదుకున్నందుకు ఆలయ చైర్మన్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గలిబిపల్లి బోర్ల అంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగుపై రైతులు దృష్టి సారించాలి

**డి.ఆర్.డి.ఓ విద్యా చందన**

**మణుగూరు నవంబర్ 07 సూర్య న్యూస్:** ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయం సద్వినియోగం చేసుకొని రైతులు మునగ సాగుపై దృష్టి సారించి ఆర్థికంగా లబ్ధి పొందాలని డిఆర్డిఓ విద్యాచందన రైతులకు అవగాహన కల్పించారు. గురువారం గుట్టమల్లారం రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ



మునగ సాగుతో ఆరోగ్యం ఆదాయం రెండు సంపాదించవచ్చని సూచించారు. మార్కెట్లో మునక్కాయలు విక్రయించి లబ్ధి పొందడంతో పాటు, మునగ ఆకులతో ఆయుర్వేద మార్గం ద్వారా ఆరోగ్యం పొందొచ్చు అన్నారు. మునగ విత్తనాల నుంచి వచ్చే ఆయిల్ అమ్మడం ద్వారా లీటరుకు రూ.600 లబ్ది పొందవచ్చన్నారు. అంతర పంటగా, పుట్టగొడుగుల పెంపకం, చేపల పెంపకం, ఆకు కూరల పెంపకం, వంటి వివిధ రకాల ద్వారా ఆదాయం వస్తుందన్నారు. తొలివిడత గా 10వేల ఎకరాల్లో విత్తనాలు రూ.1500 లకే లభిస్తాయని తెలిపారు. చెట్టుకి వచ్చే కాత ద్వారా కాయకు కనీసం ఒక్క రూపాయికి విక్రయించిన ఎకరానికి వెయ్యి చెట్లకు వేలల్లో లబ్ధి పొందవచ్చని సూచించారు. మునగ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. అంతర పంట ద్వారా, మునగ సాగు ద్వారా రైతులు బహిరంగ మార్కెట్లో ఎకరానికి 50 వేలకు పైగా లాభం పొందచ్చని సూచించారు. ఉపాధి హామీ ద్వారా మునగ సాగు చేసే రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ శ్రీనివాసరావు, ఏడీఏ తాతారావు, ఏఈఓ లక్ష్మణరావు, ఏపిఎమ్ అహ్మదుల్లా, రైతులు కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, కౌజు మోహన్ రావు, ఊకె వీరయ్య, నెల్లూరి నరసింహారావు. మేడ నరసింహారావు, మునిగల బిక్షం, తోటకూరి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేవీకేలో వేరుశనగ విత్తనాల పంపిణీ

**జగ్గయ్యపేట నవంబర్ 07 సూర్యన్యూస్** కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ఆధ్వర్యంలో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలలోభాగంగా నూనె గింజల్లో వేరుశనగ రకం




టిసిజిఎస్ 1694 (విశిష్ట). విత్తనాలను గురువారం రైతులకు పంపిణీ చేశారు.ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు కెవికె అధిపతి డాక్టర్ కే అచ్యుత రాజు వేరుశనగ పంట శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.వేరుశనగ పంటల విత్తన శుద్ధి ప్రాముఖ్యత, విత్తనం సమగ్ర పోషణ యాజమాన్యం, నేల తయారీ విధానం, సూక్ష్మ పోషక యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల ఒక నెల రోజులు వరకు పురుగు నుండి కాపాడుకోవచ్చు అని తెలియజేశారు.డాక్టర్ ఐ వెంకట్ రెడ్డి అంతర పంటలు మరియు ఎర పంటలను వేసుకోవాలని తెలియజేశారు.వేరుశనగ విత్తనం వత్సవాయి మరియు జగ్గయ్యపేట మండలంలో రైతులకు పంపిణీ చేసారు.అంతేకాకుండా క్షేత్ర పరచడం చేసి తగు సూచనలను రైతులకు అందిస్తామని తెలియజేశారు. తదుపరి కార్యక్రమ అనంతరంఆచార్య ఎన్జీరంగా జయంతిని జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్ పిఎం శివప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎన్జీ రంగా చేసిన కృషి గురించి రైతులకు వివరించారు.

# నవజాత శిశువు రక్షణ బాధ్యత అందరి పైనా ఉంది

**జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ**

**పాడేరు నవంబరు 07 సూర్య న్యూస్:** నవ జాత శిశువు రక్షణ బాధ్యత అందరిపైనా ఉందని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా లీగల్ సెల్ అధారిటీ సంయుక్తంగా శిశు సంరక్షణపై గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి గర్భం దాల్చిన దగ్గర నుండి నెలనెలా వైద్య పరీక్షలు చేయించుకున వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. ఆసుపత్రి ప్రసవం తల్లిబిడ్డకు క్షేమమని అన్నారు. చిన్న పిల్లల్లో సహజంగా రోగ నిరోధక శక్తి తక్కుగా ఉంటుందని, నవ శిశు జన్మించిన దగ్గర నుండి ఆరు నెలల వరకు తల్లిపాలను పట్టించాలని అన్నారు. ఆరు నెలల తరువాత అదనపు పోషకాహారం బిడ్డకు అందించాలని పేర్కొన్నారు. కొంత మంది తలిదండ్రులు ఆడపిల్లలు పుడితే వదిలి వెళ్లిపోతుంటారిని చెప్పారు. ఆడ బిడ్డైనా మగ బిడ్డైనా సమాన భావం ఉండాలని సూచించారు. పసిపిల్లలకు పసర మందులు వినియోగించకూడదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య పరమైన మౌలిక వసతులను సమకూరుస్తోందన్నారు. నవజాత శిశు సంరక్షణపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాలని సూచించారు.

**ఆసుపత్రి ప్రసవాలు తల్లి బిడ్డకు రక్షణ..** ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ ఆసుపత్రి ప్రసవాలు పెరగాలని అన్నారు. ఆసుపత్రి ప్రసవాల వలన వైద్యుల పర్యవేక్షణలో సుఖ ప్రసవం జరిగి తల్లి బిడ్డ సురక్షితరంగా ఉంటారని చెప్పారు. వైద్యుల సూచనల మేరకు పుట్టిన బిడ్డకు వ్యాక్సినేషన్ (టీకాలు) వేయించాలని సూచించారు. గ్రామాల్లో వ్యాక్సినేషన్పై అవగాహన కల్పించాలని చెప్పారు. గర్భవతులు బర్త్ వెయింటింగ్ హాలులో రెండు వారాలు ఉండి ఆసుపత్రిలో ప్రసవం పొందాలన్నారు. ఆర్ సి హెచ్ పోర్టల్లో గర్భవతులను సక్రమంగా నమోదు చేయడం లేదన్నారు. ఐసిడి ఎస్, వైద్య




ఆరోగ్య శాఖ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, జననీ సురక్ష వంటి పథకాల తల్లులకు వర్తింప చేయాలని పేర్కొన్నారు. ఒన్ స్టాప్ సెంటర్, శిశు సంరక్షణాధికారిని నియ మించడం జరిగిందన్నారు. ఒన్ స్టాప్ సెంటర్ సిబ్బంది గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు. బాలికల సంక్షేమం పై దృష్టి పెట్టాలన్నారు. బాలికల పట్ల అసభ్యకంగా ప్రవర్తిస్తే ఫోక్సో కేసులు నమోదు చేయాలని స్పష్టం చేసారు. పుట్టిన శిశువులను చెత్త కుప్పలు, పొదల్లో వేయకుండా ఐసిడి ఎస్ ఏర్పాటు చేస్తున్న ఊయలలో వేయాలని పేర్కొన్నారు. పిల్లలను దత్తత తీసుకోవాలంటే కారా వెబ్సైట్లో నమోదు చేసుకోవాలన్నారు. టేక్ హోమ్ రేషన్ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వివాహ వయస్సుపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రతీ ఆడబిడ్డ కనీసం డిగ్రీవరకు చదువుకుని ఆతరువాత వివాహం గురించి ఆలోచన చేయాలన్నారు. ఐసిడి ఎస్ పథక సంచాలకులు సూర్యలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన బిడ్డల్ని కని తలిదండ్రులకు ఇష్టం లేకపోతే ముళ్ల పొదలలోను, బయట విడిచి పెట్టి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో ఊయలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. త్వరలో ఊయల ప్రాగ్రాం అమలు చేస్తున్నామన్నారు. బిడ్డలను



సంరక్షిద్దామని పిలుపు నిచ్చారు. శిశువులను ఊయలలో వేసి వెళితే సంరక్షణ చర్యలు చేపడతామని పొదలలో వేసి వెళ్లడం వలన క్రిమి, కీటకాల భారిన పడి మృతి చెందుతున్నారని అన్నారు. తీసుకోవడానికి సారా కారా వెబ్సైట్లో శిశు గృహలో ఉన్న పిల్లలను దత్తత నమోదు చేసకోవాలని చెప్పారు. చిన్న పిల్లలకు రక్షణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా. విశ్వామిత్ర మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. డబ్బా పాలు, ఆవుపాలు వంటి పట్టకూడద న్నారు. తలిపాలతో బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందన్నారు. చిన్నపిల్ల సంరక్షణ, వైద్య సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో నిరక్ష్యరాస్యత ఉన్నందున గ్రామీణ ప్రాంతాలలో పసర మందులు వినియోగిస్తున్నారని అన్నారు. బిడ్డకు అనారోగ్య సమస్య వస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకుని వచ్చి వైద్యం అందించాలని పేర్కొన్నారు ఈ సమావేశంలో సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, సూపరిండెంట్ బలివాడ వేంకటేశ్వర రావు, డి ఎల్ ఎస్ ఎ సభ్యులు టి. ప్రసాదానాయుడు, మిషన్ వాత్సల్య ప్రాగ్రాం అధికారి ఎస్. అశోక్, ఒన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, పలువురు తల్లులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకొని రక్త దాన శిబిరం

**నంద్యాల టౌన్ నవంబర్ 07 సూర్య న్యూస్** నంద్యాల బ్లడ్ బ్యాంక్ నందు సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకుని సురేష్ స్వామి ఆధ్వర్యంలో 25 మంది తన మిత్ర బృందం మరియు సుబ్రహ్మణ్య స్వామి మాలధారణ స్వాములు స్వచ్ఛందంగా రక్తదానం చేయడము జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజీవీ రవీంద్రనాథ్ రవీంద్ర విద్యా సంస్థలు,బాల అకాడమీ చైర్మన్ పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానము అని రక్త దానం చేసిన మూడు నెలల కాలంలో తిరిగి వృద్ధి చెంది మరియు రక్త దానం చేయుటకు సన్నద్ధం అవటం జరుగుతుందని ఆపదలో ఉన్న వ్యక్తులకు, గర్భిణీ







స్త్రీలు ప్రసవ సమయం నందు రక్తం అవసరం అవుతుందని కాబట్టి యువత రక్తదానం చేయుటకు ముందుండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమము సుబ్రహ్మణ్య మాల స్వాములు ,సురేష్ స్వామి వారి మిత్ర బృందం,నంద్యాల బ్లడ్ బ్యాంక్ మేనేజర్ అచ్యుత్ తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ సహాయం

**మహానంది నవంబర్ 07 సూర్య న్యూస్:** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని కొత్తకోట్టాలలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి బాధితులు నక్క సుబ్బుడు



లింగమయ్య సర్వం కోల్పోయారు. గురువారం మహానంది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తాహశీల్దార్ రమాదేవి చేతుల మీదుగా వంట సామాగ్రి, దుప్పట్లు, తార్పన్ పట్టాలు, 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు,కురగాయలు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అగ్ని ప్రమాద బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అగ్రి ప్రమాదంలో సర్వం కోల్పోవడం చాలా బాధాకరమని, దీనిపై పై అధికారులకు నివేదికలు పంపి, బాధిత కుటుంబాలకు, ఆర్థిక భరోసా, న్యాయాన్ని అందజేస్తామన్నారు.అనంతరం ఆంజనేయ పురం గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో జేజి బాబు, రెడ్ క్రాస్ సొసైటీ మండల వైస్ చైర్మన్ అమర్నాథ్, టిడిపి నాయకులు గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు పి.కమలాకర్ నాయుడు, సి. శ్రీనివాసులు,లాల్ మదర్, మద్దిలేటి, సురేష్, సత్యనారాయణ,మదన శేఖర్, పొన్నపాటి, తలారి కాశన్న, తదితరులు పాల్గొన్నారు.

# 132 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత జిల్లా కలెక్టర్ బాలాజీ

**పెడన నవంబర్ 07 సూర్య న్యూస్:** వర్చువల్ విధానం ద్వారా పెడనలో 132 కెవి సబ్ స్టేషన్కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ద్వారా విద్యుత్తు స్విచ్చింగ్ కేంద్రం కు వర్చువల్ విధానం ద్వారా చేపట్టిన శంకుస్థాపనకు పెడనలోనే సబ్ స్టేషన్ ప్రాంగణంలో లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఖైది కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ పీకే బాలాజీ , విద్యుత్ అధికారులు పాల్గొన్నారు. లైవ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ఎమ్మెల్యే తో జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. 132 కెవి సబ్టేషన్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఈ సబ్ స్టేషన్ ద్వారా మూడు మండలాల ప్రజలకు విద్యుత్ కష్టాలు తీరని ఉన్నాయని అందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానంగా పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో ప్రజలకు ఆక్వా రంగానికి ఉపయోగపడుతుందన్నారు. గతంలో లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతూ మోటర్లు కాలిపోయి నాణ్యమైన విద్యుత్ ద్వారా అందక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని కష్టాల్లో నుంచి బయటపడటానికి నాణ్యమైన కరెంటు దోహదపడుతుందన్నారు. ఆక్వారంగాన్ని ఆదుకున్నట్లు అవుతుందన్నారు. గతంలో మన ప్రభుత్వం అధికారంలో ఉండగా 2014 -15 సంవత్సరంలో బంటుమిల్లిలో 48 కోట్ల



రూపాయలతో సబ్ స్టేషన్ ను శంకుస్థాపన చేశారని ఆ పనులు పూర్తి పూర్తి కాలేదన్నారు. ఈలోపే ప్రభుత్వ మారటం ఆ సబ్ స్టేషన్ అట్లాగే నిలిచిపోయిందన్నారు. ఇప్పుడు మరల మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీరు 48 కోట్ల దాని మంజూరు చేయడమే కాక ఇ 132 కెవి సబ్ స్టేషన్కు అనుసంధాన్నించటం ఎంతో మేలు కరమైన విషయం అన్నారు. నిరంతరం కరెంటు ఇచ్చేందుకు దోహదపడు తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుకున్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వివరణ ఇస్తూ 4, వేలు ఆక్వారైతు లకు మేలుకరంగా ఉంటుందని, గతంలో బందరు పామర్రు నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో విద్యుత్ సరఫరా ఉండేదని ,లో వోల్టేజ్ తో ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడే వాళ్ళని ఇప్పుడు ఇబ్బందులు అని అధిగమించి 132 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపన చేయటం



చాలా ఆనందదాయకమన్నారు. గతంలో నాలుగు పీటర్లు ఉన్నాయని ఒక పీటర్ పోయిన మిగిలిన వాటితో విద్యుత్ రావటంతో లోబెల్టేజ్ వచ్చేది అన్నారు.భవిష్యత్తు కాలంలో బందరు పోర్టుకు, గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు, విద్యుత్ అందించవచ్చునన్నారు.గన్నవరం, విజయవాడ రూరల్, ఉంగుటూరు మండలాల 3 లక్షల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు సి పి డి సి ఎల్ ఎస్ ఈ జీవి శ్రీనివాసరావు, హెచ్ ఈ ఎం సత్యనారాయణ, ట్రాన్స్కో ఎస్సీ భాగ్యరాజు, పెడన ఏడి ఈ సి హెచ్ ఆర్ కే మాణిక్యాలరావు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 08 నవంబర్, 2024

## భగవద్గీత పిరికితనాన్ని తొలగించి.,
## సాహస వంతులను చేస్తుంది:స్వామి అర్చనానంద

కర్నూలు నవంబర్ 07సూర్య న్యూస్ భగవద్గీతను ఆశ్రయిస్తే సకల సంపదలు చేకూరుతాయని, హృదయ దౌర్బల్యం దూరమవుతుందని, స్వామి వివేకానందులను,





బాలగంగాధర తిలక్, మహాత్మా గాంధీ వంటి ఎందరో మహనీయులకు స్ఫూర్తినిచ్చిన గ్రంథం అని రామకృష్ణ సేవాశ్రమం నిర్వాహకులు స్వామి అర్చనానంద అన్నారు. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు భగవద్గీత స్వామి వివేకానందునితో పాటు మహాత్ములను ఎలా ప్రభావితం చేసిందో వివరించారు. తదనంతరం విద్యార్థులందరికీ మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ పురాణ కాలం నుండి ఆధునిక కాలం వరకు కూడా భగవద్గీతపై అనేక వ్యాఖ్యానాలు పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయని, అటువంటి సద్గ్రంథాన్ని ముఖ్యంగా విద్యార్థి దశలోనే అధ్యయనం చేయాలని, దాని ద్వారా మన జీవిత గమ్యం చేరుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు రెడ్డి, వివేకానంద స్టడీ సర్కిల్ సమన్వయాధికారి మాదుగుల నాగఫని శాస్త్రి, ఎన్.ఎస్.ఎస్.కో-ఆర్డినేటర్ కె.సురేశ్ కుమార్, వివేకానంద రామకృష్ణ భావ ప్రచార సమితి అధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టర్ శరత్చంద్ర, సుధాకరుతో పాటు కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను
## సద్వినియోగం చేసుకోవాలి.ఏపిఓ

నందవరం నవంబర్ 07 సూర్య న్యూస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ శ్రీనివాసులు ,





ఈని సూర్యహోన్ అన్నారు.నందవరం లో స్థానిక బీసీ కాలని, ఎస్సి కాలని యందు ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ. ఉపాధి హామీలో చిన్న నీటి కుంటలు, పెద్ద నీటి కుంటలు, ఫారంపండ్లు, మామిడి మొక్కల పెంపకం, ట్రెంచ్ లు, ఏటవాలు ప్రాంతాల్లో కందకాల తవ్వకాలు, పశు గ్రాస పెంపకం లాంటి పనులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అవకాశం ఉన్న రైతులు, కూలీలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకుని నగరాలకు వలస వెళ్లే పరిస్థితి రానీయకుండా ప్రభుత్వం విరివిగా ప్రతి ఒక్క కూలీకి ఉపాధి హామీ పని కల్పిస్తుందని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే కూలి డబ్బులు ప్రభుత్వం నుండి బదిలీ చేయడం జరుగుతుందని చెప్పారు. దళారు లతో పనిలేకుండా కూలీల కష్టం కూలీలకే అందజేయడం జరుగుతుందని అన్నారు. నందవరం లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిఏ సువర్ణలత,ఎఫ్ ఏ శివ, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లను
## పరిశీలించిన ప్రశాంతిరెడ్డి

నెల్లూరు నవంబర్ 07 సూర్య న్యూస్ ఈ నెల 8వ తేదీ నుంచి నెల్లూరులోని వి.ఆర్.సి మైదానంలో నిర్వహించనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లను కోవూరు



నియోజకవర్గ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. గురువారం వి.ఆర్.సి మైదానానికి చేరుకున్న ఆమెకు కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మైదానం అంతా కలియదిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. పెండింగ్ పనులపై కమిటీ సభ్యులకు



దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తాము రాజకీయాల్లోకి రాకముందు నుంచి గత 8 సంవత్సరాలుగా కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది మరింత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ ఆలయ నమూనా, అయోధ్య రామాలయం నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, అర్చకులు పవన్ శర్మ, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కొవ్వూరు-భద్రాచలం రైల్వే లైను రోడ్డు మరో కొత్త రైలు మార్గం

కొవ్వూరు నవంబర్ 07 సూర్య న్యూస్ : ఏపీలో మరో కొత్త రైల్వే లైనుకు శ్రీకారంకొవ్వూరు-కొత్తగూడెం కొత్త రైలు మార్గం భూ సేకరణ చేయాలన్న సీఎం చంద్రబాబుఆంధ్రప్రదేశ్‌లో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులన్నీ ఒక్కొక్కటిగాపట్టాలెక్కుతున్నాయి. కేంద్రం సహకారంతో వరుసగా నిధులు విడుదలవుతుండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భూ సేకరణపై ఫోకస్ పెట్టారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు ప్రారంభమవుతున్నాయి. తాజాగా గత 60 ఏళ్లుగా కేవలం పేపర్లకు మాత్రమే పరిమితమైన కొవ్వూరు - భద్రాచలం రోడ్డు రైల్వే లైను పట్టాలెక్కబోతోంది. ఈ రైల్వే ప్రాజెక్టుకు సంబంధించా భూసేకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కుతుందని భావిస్తున్నారు కొవ్వూరు-భద్రాచలం రోడ్డు రైల్వే లైను నిర్మాణం జరిగితే జిల్లాలోని మెట్ట మండలాలకు రైలుప్రయాణం దగ్గరవుతుందంటున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా ఈ రైలు మార్గం నిర్మాణం ఉంటుందని చెబుతున్నారు తెలంగాణ ప్రభుత్వం ఈ రైల్వే మార్గాన్ని తల్లాడ - దేవరపల్లి హైవేకు అనుసంధానంగా లైను వెళ్లేలా ఉండాలని కోరుతోంది. ఈ లైను గ్రీన్‌ఫీల్డ్ హైవే వైపు




అయితే చింతలపూడి, టి.నరసాపురం మండలాలకు రైలు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది మిగిలిన జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం మండలాలకు ఏ వైపు నుంచి లైను నిర్మించినా రైలు మార్గం దగ్గరగా ఉంటుంది గతంలో ఈ లైనును భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వేస్టేషన్ నుంచి కొవ్వూరు వరకు నిర్మించాలనే ప్రతిపాదనలు చేశారు ప్రస్తుతం కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు సింగరేణి, దక్షిణ మధ్యరైల్వేలు కలిసి లైను నిర్మాణం పూర్తిచేశాయి. అలాగే సత్తుపల్లి నుంచి కొత్తగూడేనికి ఈ లైను ద్వారా బొగ్గు రవాణా నడుస్తోంది. అందుకే ఈ కొత్త రైలు మార్గాన్ని సత్తుపల్లి నుంచి చింతలపూడి, టి.నర్సాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాల మీదుగా కొవ్వూరుకు వేయాలని భావిస్తున్నారు. అయితే తెలంగాణ ప్రతిపాదనల ప్రకారం చూస్తే.. సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాల మీదుగా లైను ఉంది హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు ఇప్పుడున్న విజయవాడ లైనుకు ప్రత్యామ్నాయంగా దగ్గర లైను కోసం రైల్వేశాఖ ప్లాన్ చేస్తున్న సమయంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా నిర్మాణం జరిగే సూచనలు ఉన్నాయంటున్నారు ఈ రైలు మార్గం ద్వారా హైదరాబాద్ - విశాఖల మధ్య 90 కి.మీ.దూరం తగ్గే అవకాశం ఉండటున్నారు భద్రాచలం రోడ్డు-కొవ్వూరు కొత్త రైల్వే లైను ఎటు నిర్మించినా, జిల్లా మీదుగా వెళ్లడం తప్పనిసరి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మరో రైల్వేలైను ఏర్పడటం ఖాయం అనే టాక్ వినిపిస్తోంది అదే జరిగితే ఈ ప్రాంతవాసుల 60 ఏళ్ల కల నెరవేరినట్లే త్వరలోనే ఈ కొత్త మార్గంపై పూర్తిగా క్లారిటీ వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

## ఈ నెల 10 న జరిగే భగవాన్ ధన్వంతరి
## జయంతి ఉత్సవాలను జయప్రదం చెయ్యండి

**ఉత్సవ కమిటీ నాయకులు వణుకూరి సురేష్, అవనిగడ్డ ఆంజనేయులు పిలుపు**

విజయవాడ నవంబర్ 07 సూర్య న్యూస్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ నాయకులు వణుకూరి సురేష్ , అవనిగడ్డ ఆంజనేయులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బి రామారావు అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర , శ్రీమతి ఎస్ . సవిత లతోపాటుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు . అంతేకాకుండా పూర్వపు కృష్ణాజిల్లా శాసన సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వారు వివరించారు . భారతీయ వైద్యానికి మూలపురుషుడైన భగవన్ ధన్వంతరి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని , ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించాలని తాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు .

## పసుపు పై మహిళా రైతులకు శిక్షణ

మహానంది నవంబర్ 07 సూర్య న్యూస్: మహానందిలోని జిన సంకర తపోవనం వద్ద పసుపు పై మహిళా రైతులకు జాబ్ బూస్టర్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం శిక్షణ



కార్యక్రమం నిర్వహించారు. సి డబ్ల్యూ సి ఎన్ ఎన్ ఫౌండేషన్ డాక్టర్ జోసెఫిన్, జేబీఐ బూస్టర్ ఇండియా ప్రోగ్రాం హెడ్ దేవసగాయం వారు మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమం ఆర్థిక స్థిరత్వం పెంపు, లింగ సమానత్వం, శిశు కార్మికత నివారణ, వాతావరణ మార్పులపై అవగాహన పెంచడంలో దోహదపడిందన్నారు.మహిళల పాత్ర, వ్యవసాయంలో వారి భాగస్వామ్యం, వారి రోజువారీ కృషి, అందుకునే వేతనం, పొదుపు విధానం, ఆర్థిక నిర్వహణ, శిశు కార్మికతపై వారి అభిప్రాయం, పిల్లల విద్య, పసుపు ఉత్పత్తుల మార్కెటింగ్, దిగుబడి, నాణ్యత పెంచడం కోసం సమగ్ర కీటకాల నిర్వహణ ఐపీఎం పద్ధతులు, పసుపు పంటను ఇతర పంటలతో కలిపి సాగు చేయడం వంటి అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ఎం.వి ఫౌండేషన్ సాయి కుమార్ శిశు కార్మికతపై అవగాహన, పిల్లల విద్య గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 20 మంది మహిళ రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పై అడ్డుకోవడంపై పమిడి తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం లేఖ

దగదర్తి నవంబర్ 07 సూర్య న్యూస్ దగదర్తి మెయిన్ రోడ్డు నుండి దగదర్తి తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్లను కలుపుతూ శాసన సభ్యులు శ్రీ





దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మూడు సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన నిర్వహించ తలపెట్టిన శిలా ఫలక స్తూపాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలెపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు వారి అనుచరులు గురువారం ధ్వంసం చేయడం జరిగింది. స్థూపాన్ని నిర్మిస్తున్న మేస్త్రిని భయభ్రాంతులకు గురి చేసి, మా దగదర్తి మండలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం లేదని, కాదని చేపడితే ఇలాంటి గతే పడుతుందని, వారి అంతు చూస్తామని బెదిరించడం జరిగింది. ఇక్కడ ఎవరూ ఎలాంటి పనులు చేయవలసిన అవసరం లేదని, ఏదైనా మా ఆజ్ఞ ప్రకారమే చెయ్యాలని, మండలంలో అధికారులను బెదిరిస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పమిడి రవి చౌదరి లేఖ లో పేర్కొన్నారు.

## ప్రమాదం లో మృతి చెందిన పీఈటీ రమేష్ కుమార్తె భవితకు
## నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ

శ్రీ సత్యసాయి బ్యూరో నవంబర్ 07 సూర్య న్యూస్ శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి ఈ టీగా పనిచేస్తున్న రమేష్, పెనుకొండలో నివాసం ఉంటూ





తనకున్న ఇద్దరు కూతుర్లను శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిస్తున్నాడు. పెద్ద కూతురు సాయి భవిత హాకీ పోటీలలో 3,4,5 తేదీలలో నెల్లూరు జిల్లాలో పాల్గొని జాతీయస్థాయికి ఎంపిక కావడంతో వారు 6వ తేదీ ధర్మవరం వచ్చారు అక్కడ నుండి పెనుకొండ కు వస్తుండగా గుట్టూరు కనుమ వద్ద వెనకనుంచి బొలెరో వాహనం ఢీకొట్టగా ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే గుట్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,అప్పటికే సాయి భవిత మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. తీవ్రంగా గాయపడిన రమేష్ ను మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. నేడు ధర్మవరం లోని వారి ఇంటి దగ్గర కు వెళ్లి భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులని పరామర్శించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ.

## మున్సిపల్ వైస్ చైర్మన్ నందినిరెడ్డి మాతృమూర్తి మృతి

**పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి,వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్**

పెనుకొండ నవంబర్ 07 సూర్య న్యూస్ శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెనుకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నందిని జయారెడ్డి, మాతృమూర్తి అల్లగడ్డ చెన్నమ్మ, బుధవారం తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు %c% పెనుకొండ నియోజక వర్గం సమన్వయకర్త శ్రీమతి కే.వి. ఉషాశ్రీచరణ్ పెనుకొండ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని వారి స్వగృహంకు చేరుకొని అమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి భౌతిక దేహానికి రాష్ట్ర మాజీ వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్, వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, పుష్పం సుధాకర్ రెడ్డి, మాజీ







మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, సోమందేపల్లి జడ్పిటిసి డి సీ అశోక్,పెనుకొండ పట్టణ కన్వీనర్ రాము, ఎంపీటీసీ కిష్ట ,మండల వైసిపి నాయకులతో పాటు కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# లోక కళ్యాణం కోసం భక్తుల చెంతకే భగవంతుడు

గుంతకల్లు నవంబర్ 07 సూర్య న్యూస్ : శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఆలయ నూతన ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి,అర్చకులు రాకేష్ కుమార్ స్వామి, చెన్నకేశవ స్వామి, వారిచే ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులుచే ప్రత్యేక పూజలు నిర్వహించికొప్పలకొండ భజన బృందం వెంకట్ రాముడు వారిచే పెద్ద ఎత్తున భజనలు కార్యక్రమంలో జరిగినవి.అనంతరం నందకిషోర్ స్వామి మాట్లాడుతూ.... ఇలాంటి దేవస్థానముకు నేను అర్చకులుగా రావడం నేను ఎన్నో జన్మల చేసుకున్న పుణ్యం భావిస్తూ ఎందుకంటే ఎన్నో క్షేత్రాలు చూశాను ఇంతటి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి విగ్రహాలను చూడలేదని చూస్తూ ఉంటే సాక్షాత్తు శ్రీమన్నారాయణును చూసినట్లుగా ఉందని తెలియజేస్తూ పట్టణాలు గ్రామాలు బాగుండాలని పాడిపంటలతో సుభసంతోషాలతో అష్ట ఆయురారోగ్యాలతో గ్రామం ప్రశాంతంగా ఉండాలి మీ గ్రామానికే భగవంతుడుభక్తుడు చెంతకే భగవంతుడు ప్రతి పల్లెకు వెళ్లి అక్కడున్న పెద్దలను కలిసి గ్రామ ప్రచారం చేసి అక్కడున్న దేవాలయంలో విశ్వశాంతి కోసం లక్ష్మీనారాయణ





స్వామి శాంతి కళ్యాణం జరుపబడును దేవస్థానం నిత్య కళ్యాణ పచ్చ తోరణం వలె శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి శాంతి హోమాలు సత్యనారాయణ స్వామి వ్రతాలు పిల్లల నామకరణాలు పిల్లలకు అక్షరాభ్యాసం తో పాటు సంతానం పిల్లలు అలగని పెళ్లిళ్లు లగ్న పత్రికలు రాయుట కాని వారు అనారోగ్యంతో బాధలు మానసిక ఆర్థికంగా బాధపడుతున్న ఉన్న వారికి ధనవంత్రి హోమం 60 సంవత్సరాలు దాటిన దంపతులకు షష్టిపూర్తి కార్యక్రమాలుఆడపడుచులకు ఒడి బియ్యం కార్యక్రమాలు ప్రజలకు భక్తులకు స్వామి అమ్మవారు దర్శనముతోప్రజలకు మంచి జరగడం కోసం కార్యక్రమాలు రూపొందిస్తామని దైవ పుణ్య కార్యాయంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో శివరత్న, సులోచన, హనుమప్ప, శంకరప్ప, మునీశ్వరప్ప, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో మీ ఇంటి వద్దనే క్యాన్సర్

# ఉచితంగా వైద్య పరీక్షలు

**ప్రొద్దుటూరు నవంబర్ 07 సూర్య న్యూస్ :** జాతీయ కాన్సర్ అవగాహనా దినం సందర్భంగా శ్రీరాముల పేట లోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు బుధవారం కాన్సర్, అవగాహనా సమావేశం, ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ మాట్లాడుతూ త్వరలో మీ ఇంటి వద్దనే 18 సంవత్సరంలు దాటిన ప్రతి పౌరునికి ఉచితంగా కాన్సర్ పరీక్షలు చేస్తారని, ముందస్తు పరీక్షలు కాన్సర్ ను



గుర్తించవచ్చని, ప్రజలందరూ నిర్లక్ష్యం చేయకుండా మా సిబ్బంది మీ దగ్గరికి వచ్చినపుడు సహకరించి కాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని, కాన్సర్ లక్షణాలు ఏవి అనగా నోటిలో ఎరుపు లేదా తెలుపు మానని పుండ్లు, నాలుక క్రింద గడ్డలు, రొమ్ములో గడ్డలు, రొమ్ము నొప్పి మరియు రంగుమారడం,చనుమొనలో చీము కారడం, చనుమొన లోపలికి పోవడం, అసాధారణ రక్త శ్రావం, ఋతుక్రమం లో మార్పులు, పొత్తి కడుపులో నొప్పి, ఎటువంటి కారణం లేకుండా బరువు పెరగడం లేదా తగ్గడం, కుటుంబం లో ఇంతకు ముందు ఎవ్వరికైనా కాన్సర్ వుండడం మొదలగునవి వుంటాయని కావున ప్రజలందరు ఇంటింటి కాన్సర్ స్క్రీనింగ్ చేయించుకొని ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు ఏ యన్ ఎం మరియు ఆశ లు, తదితరులు పాల్గొన్నారు.

## కోతులు బాబోయ్ కోతులు గ్రామస్తులు

**గోపాలపురం నవంబర్0 7 సూర్య న్యూస్:** కోతులు పంట పొలాలను పాడుచేస్తూ, మనుషులపై దాడి చేస్తున్నాయని, కోతులను పట్టు కొని అడవి ప్రాంతంలో



వదిలిపెడతామని గ్రామ కార్యదర్శి అనురాధ తెలిపారు. గురువారం స్థానిక గోపాలపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాల, స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్, కోతుల బెడద ఎక్కువగా ఉందని, మండల తాసిల్దార్ కార్యాలయం సమీపంలో, ఎంపీడీవో కార్యాలయం సమీపంలో, గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పలువురు గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. పలుచోట్ల కోతులు ఎక్కువగా ఉన్నాయని, కోతులను చూసి,చదువుకునే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, భయభ్రాంతులకు గురవుతున్నారని, గ్రామస్తులు ఇచ్చినఫిర్యాదుల మేరకు, అధికారులు స్పందించి. రెండు రోజులుగా .కోతులను పట్టుకుని, బోనులో పెట్టి కోతులను అడవి ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెడతామని కార్యదర్శి అనురాధ, పాత్రికేయులకు తెలిపారు.

## ఓకే సారీ 5 గోల్డ్ మెడల్స్ సాధించిన

# నంద్యాల ఆణిముత్యం

**పసేద్దుల సింధుజ ను ఘనంగా సన్మానం చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల టౌన్ నవంబర్ 07 సూర్య న్యూస్** నంద్యాల పట్టణానికి చెందిన దళిత అమ్మాయి ఎంఏ చరిత్ర విభాగంలో కర్ణాటక యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించి






బెంగళూరు యూనివర్సిటీలో ఒకేసారి 5 గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత, నంద్యాల ఆణిముత్యం సింధుజకే దక్కిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం గోల్డ్ మెడల్ సాధించిన సింధుజ కు సన్మానం చేసిన అనంతరం ఎంపీ శబరి మాట్లాడుతూ సివిల్స్ చదివి మన రాష్టానికి, దేశానికీ పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, నీకు అన్ని రకాల సహాయ, సహకారాలు తాను అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.నంద్యాల పట్టణానికి చెందిన పసేద్దుల, సింధుజా ఎంఏ చరిత్ర విభాగంలో కర్ణాటక యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ రావడం, " 5 " గోల్డ్ మెడల్స్ రావడం నంద్యాల జిల్లా కే గర్వకారణం అన్నారు. ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన సింధుజ చదువుల తల్లిగా నిలిచారని కొనియాడారు. నీవు ఇంతకన్నా పై చదువులు చదుకో నేను నీకు అండగా ఉంటా అని ఎంపీ బైరెడ్డి శబరి భరోసా ఇస్తారు. నీకు అన్ని వేళల సహాయం చేస్తానని, నీ ఉన్నత చదువులకి, సివిల్స్ కి నేను సహకరిస్తానని . ఆదర్య పడకుండా ముందుకు సాగాలని బైరెడ్డి శబరి సింధుజకు హామీ ఇచ్చారు.ఈ కాలంలో ఆడపిల్లలకు చదువు ఎందుకు అని చదుకొని ఎవరిని ఉద్ధరిస్తుందని, పెళ్లి చేసి అత్తారింటికి పంపే ఈ రోజుల్లో ఎంతో కష్టపడి తినొ తినకనో, రెక్కలు ముక్కలు అయ్యేలా పిల్లలకు చదివిస్తే చాలు అని చెప్పి, చదువులకు ఎంత ఖర్చు అయినా కానీ అని అప్పులు చేసి చదివించి ప్రోత్సహం అందించిన తల్లి భారతి, తండ్రి అరుణ్ కుమార్ లను ఎంపీ శబరి అభినందించారు. నంద్యాలలలో 10వ తరగతిలో 9.7 ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యి, శ్రీ చైతన్య కాలేజీ విజయవాడ 2016 లో ఇంటర్మీడియట్ బైపీసీ లో 90% ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించి,2020, గ్రాడ్యుయేట్ నారాయణ ఐఏఎస్ అకాడమీ హైదరాబాద్ 9.3.సీజీపీ. బ్యాచిలర్స్ ఆఫ్ ఆర్ట్స్. తరువాత పోస్ట్ గ్రాడ్యుయేట్ 2023 లో కర్ణాటక యూనివర్సిటీలో 7.77.సీజీపీ ఏ, యూనివర్సిటీ ఫస్ట్ "5" గోల్డ్ మెడల్స్ సింధుజ సాధించి, బెంగళూరు యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ ,సెంట్రల్ కాలేజీలో గోల్డ్ మెడల్, వినంత కాలేజీలో గోల్డ్ మెడల్, 58 టీహెచ్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ వారికే నరసయ్య గోల్డ్ మెడల్, 58 టీహెచ్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, కే.వీరతప్ప గోల్డ్ మెడల్ వచ్చాయంటే ఆమె నిరంతర శ్రమ, చదువుపై అంకిత భావం, పట్టుదల తెలియజేస్తున్నాయని ఎంపీ శబరి , ప్రముఖ పారిశ్రామిక వేత్త బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి లు అన్నారు. గోల్డ్ మెడలిస్టు సింధుజ, ఆమె తల్లిదండ్రులు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సోషల్ మీడియా ప్రతినిధి డక్క శ్రీకాంత్ తదితరులు శాలువా కప్పి, పుష్పగుచ్చం చేతికిచ్చి ఘనంగా సన్మానించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గోల్డ్ మెడలిస్టు సింధుజకు మిఠాయి తినిపించి, నీవు సివిల్స్ చదవడానికి నేను అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తానని మరోసారి హామీ ఇచ్చారు.

## గ్రామసభ సద్వినియోగం చేసుకోండి

**కొడవలూరు నవంబర్ 07 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం గుండాలమ్మ పాలెం, బసవాయిపాలెంలో గ్రామసభ ఏర్పాటు



చేశారు రీ సర్వేలో వచ్చిన సమస్యను సవరించేందుకు సర్వే నిర్వహించారు. రైతుల దగ్గర నుంచి వచ్చిన అర్జులను స్వీకరించి, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే మాకు తెలపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలోసర్వే డ్యూటీ, మండల సర్వే, సర్పంచ్, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీలకు స్పష్టమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలి

**దరఖాస్తులు ఏట్ టు వ్యూ ఉండకుండా చూడాలి..బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా దరఖాస్తులు పరిష్కరించాలి...జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ**

**కర్నూలు నవంబరు 07 సూర్య న్యూస్** ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలకు స్పష్టమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్" కు వచ్చే అర్జీలకు సరైన ఎండార్స్మెంట్ ఇచ్చే విధంగా అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లకు జిల్లా రెవెన్యూ అధికారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్" కు వచ్చిన దరఖాస్తులను పరిష్కారంలో అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ లో నాణ్యతను పెంచడానికి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు దరఖాస్తులకు ఇచ్చే ఎండార్స్మెంట్ ను జిల్లా అధికారులు తప్పనిసరిగా జాగ్రత్తగా చూసి క్లోజ్ చేయాలే తప్ప ఇతర సిబ్బంది వాటిని క్లోజ్ చేయకూడదన్నారు. అర్జీదారుడికి ఇచ్చే ఎండార్స్మెంట్ తప్పనిసరిగా తెలుగులో భాషలో ఉండడంతో పాటు టైప్ ఫార్మాట్ లో ఎండార్స్మెంట్ ఉండాలన్నారు. పిజిఆర్ఎస్ కు వచ్చే దరఖాస్తులో కొన్ని సింపుల్ గా పరిష్కారం చేసేవి ఉంటాయని, కొన్ని ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ ఉండడం జరుగుతుందని అందుకు వచ్చిన అర్జీని ముందుగా చదివి కంటెంట్ పరంగా పరిష్కరించే వాటిని పరిష్కరించాలని లేకపోతే ఈ కారణం వల్ల పరిష్కరించ లేకపోతున్నాము అని సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. రానున్న రోజుల్లో గ్రీవెన్స్ పరిష్కరించే అధికారులకు అందరికీ లాగిన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులకు వచ్చిన గ్రీవెన్స్ లను 24గం.ల్లో ఓపెన్ చేసి



చూడాలన్నారు. ఏట్ టు వ్యూ (%ఎవ్ శీ ఎఱవష%) అనేది ఉండకుండా అలెర్ట్ మెసేజెస్ వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా సంబంధిత అర్జీ మీ శాఖకు సంబంధించినది అయితే మీరు సరైన సమయంలో పరిష్కారం చెయ్యాలని లేకపోతే సంబంధిత శాఖకు అర్జీని బదిలీ చేయాలన్నారు. అర్జీ పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో విచారణకు వెళ్ళినప్పుడు సిబ్బంది అర్జీదారుడికి దగ్గరకు వెళ్లి సమస్య తెలుసుకుంటున్న ఫోటో, ఎండార్స్మెంట్ ఇస్తున్న ఫోటోను అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా ఉంటారు కాబట్టి పరిష్కారం అయిన ప్రతి ఒక్క అర్జీని అధికారులే ఆడిట్ చేయాలన్నారు. రీఓపెన్ కేసులు ఎక్కువ శాతం ఉండకుండా జిల్లా అధికారులు ఇచ్చే ఎండార్స్మెంట్ ను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకొని అప్లోడ్ చేయాలన్నారు.సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఇచ్చే ఎండార్స్మెంట్ ఆఖరి క్షణంలో రావడం జరుగుతుందని, అలా కాకుండా అర్జీ పరిష్కారం కోసం 30 రోజుల సమయం ఉంటుంది కాబట్టి 10 రోజులకు ముందే అందుకు సంబంధించిన ఎంక్వైరీ రిపోర్ట్, ఎండార్స్మెంట్ ను



డిఆర్ఓ కు అందజేయాలన్నారు. అందుకు అలెర్ట్ కాల్స్ ద్వారా కూడా వారికి గుర్తుచేయడం జరుగుతుందన్నారు. ఆఖరి క్షణంలో ఇచ్చే ఎండార్స్మెంట్ వారు నేరుగా కలెక్టర్ గారికి అందజేయాలన్నారు.పిజిఆర్ఎస్ వర్క్ ఫ్లో, గ్రీవెన్స్ నమోదు, గ్రీవెన్స్ ఆడిట్, బియాండ్ ఎస్ఎల్ఏ పై వెళ్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు పిజిఆర్ఎస్ లో అప్లోడ్ చేసిన తప్పుడు ఎండార్స్మెంట్స్ పై పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు.అనంతరం జిల్లా అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు అడిగిన సందేహాలను వారు నివృత్తి చేశారు.సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై విజయం -స్క్రీనింగ్ తో సాధ్యం

**ప్రొద్దుటూరు నవంబర్ 07 సూర్య న్యూస్** ముందస్తు పరీక్ష ల ద్వారా క్యాన్సర్ ను ముందు గానే తెలుసుకోవడం జాగ్రత్తలు తీసుకోవడం వలన క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చు అని గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా జరిగిన ర్యాలీ లో




పాల్గొన్న కామనూరు ప్రాధమిక కేంద్రం వైద్యాధికారి డా శ్రీనివాస్ పై విదంగా పేర్కొన్నారు. ఇంకా డాక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఉచితంగా ఇంటి వద్ద నే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయుంచు కొని జాగ్రత్త లు తీసుకోవడం వల్ల జీవితాన్ని పొడిగించుకోవచ్చు అని క్యాన్సర్ గురించి తెలుసు కొని జాగ్రత్త లు తీసుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ లు పి హె చ్ సీ పరిధిలోని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీ హె చ్ ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్స్ బి ఏ వర ప్రసాద్ చంద్ర కళ ఫార్మాసీ ఆఫీసర్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ మధు ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ ఆరోగ్య మందిర్ సీ హె చ్ ఓ లు మెర్సీ నీనా గౌతమీ హెల్త్ అసిస్టెంట్ లు సుబ్బయ్య శ్రీనివాస్ లక్ష్మినారాయణ చంద్ర శేఖర్ ఏ యన్ యం లు ఎలిజబెత్ రాణి గోవిందమ్మ అచ్చమ్మ నాగ సుహాసిని యశోద అరుణ వేదవతి ఆశాలు బిందు ప్రభావతి నాగలక్ష్మమ్మ పుష్ప లత వాసీ రహమతున్నిసా ఖాజాబీ చెంచమ్మ శ్రీదేవి లక్ష్మి ప్రసన్న వరలక్ష్మి భాగ్యమ్మ శివ జ్యోతి పద్మావతి సంజమ్మ సుబ్బమ్మ డి ఈఓలు ప్రసన్న దేవ రాజు హరి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం

**హైవే రోడ్లపై గుంతల పర్వం**

**రాయదుర్గం నవంబర్ 06 సూర్య న్యూస్** పట్టణంలోని ఎన్ హెచ్ 544లో నాసిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో ప్రమాదానికి గురైతున్నాయి. పట్టణ సమీపంలోని చెక్పోస్ట్ వద్ద గత రాత్రి హఠాత్తుగా సొరంగం ఏర్పడింది, రోడ్డు నిర్మాణ పనులు నాసిరకంగా జరగడంతోనే



హఠాత్తుగా హైవే రేట్ గుంతల మయంగా మారుతుంది. దీనికి సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు కూడా నిర్లక్ష్యపు ధోరణి అవలంబిస్తున్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు.

## సీనియర్ టిడిపి కార్యకర్త తీవ్ర అనారోగ్యంతో ఆకస్మిక మృతి

**సోమందేపల్లి నవంబర్ 07 సూర్య న్యూస్** సోమందేపల్లి పంచాయతీ పరిధిలోని చాకర్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త బెస్త నాగేంద్ర,అనారోగ్యం కారణంగా భువనేశ్వర్ లో ఆయన కూతురు, అల్లుడు, అక్కడ ఉద్యోగారీత్యా ఉండడంతో అనారోగ్య కారణంగా అక్కడికి వెళ్లారు. అక్కడ తీవ్ర అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడం జరిగింది, భువనేశ్వర్ నుండి బెస్త నాగేంద్ర, మృతదేహాన్ని ఆయన స్వగ్రామం చాకర్లపల్లి గ్రామానికి శుక్రవారం



ఉదయం ఐదు గంటల లోపల తీసుకు వస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆక్రమణలు బైటికి తీస్తానన్న కూటమి ఎమ్మెల్యే

**మౌనం వహించడం లో ఆంతరమేమిటి..??..125 ఎకరాలు ఆక్రమణ ఆరోపణకు చర్యలు ఎక్కడ...!**

**ఎందుకు తవ్వారు.. ఎందుకు ఆపారు...ఎందుకు సైలెంట్ అయ్యారు...!...అధికారం మీద ఆరోపణలు కూడా మీవే..?**

**కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాట్ కామెంట్స్**

**నెల్లూరు నవంబర్ 07 సూర్యన్యూస్** 125 ఎకరాల భూమి ఆక్రమణ జరిగితే ఎందుకు బయటకు తియ్యలేకపోతున్నారు అంటూ కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ను ప్రశ్నించారు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం కావలికి విచ్చేసిన ఆయన రైల్వే రోడ్ లో ఉన్న మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రవణ్ కుమార్ ను కలిసి తనపై సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే తనపై చేసిన ఆరోపణలకు రుజువు ఎందుకు చేయలేదు, ఆక్రమణలు జరిగాయని పత్రిక ముఖంగా సోషల్ మీడియాలో వార్తలు వచ్చినప్పుడు దానిపైన ఎందుకు మౌనం పాటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం తను ఆక్రమణ చేశారని పత్రిక ప్రకటన ద్వారా చెప్పిన మున్సిపల్ కమిషనర్ చర్యలు ఎప్పుడు తీసుకుంటారు చెప్పాలని డిమాండ్ చేశారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి 125 ఎకరాలు కావలి పట్టణంలో ప్రభుత్వ భూమి ఆక్రమించారంటూ ఆయన చేసిన ఆరోపణలకు దీటుగా సోషల్ మీడియాలో అనేకమైన జువిచ్ఛాకరమైన భాష రాసి నేడు ఎందుకు మౌనం పాటిస్తున్నారు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.. మున్సిపల్ కమిషనర్ ద్వారా పత్రికా సమావేశం నిర్వహించి నిజమే 120 ఎకరాలు ఆక్రమణ చేశారని చెప్పి దాంట్లో 70 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పినప్పుడు స్వాధీన పరుచుకున్న భూముల్లో ప్రభుత్వ భూమీ అని బోర్డ్ ఎందుకు పెట్టలేదు , అలాగే ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ వేయిస్తానని చెప్పిన కమిషనర్ నేడు వాటిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు కావలి పట్టణ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.... 2019 నుండి




24 వరకు తన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జగనన్న లే అవుట్ కోసం 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వమని కోరితే అప్పటి ఆర్డీవో శీనా నాయక్ కావలిలో ఎక్కడ ప్రభుత్వ భూమి లేదని చెప్పారు అన్నారు.. మరి ఇప్పుడు 120 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ అంటున్నారు మరి ఆరోజు లేని ప్రభుత్వ భూమి ఈరోజు ఎలా వచ్చిందంటూ మున్సిపల్ కమిషనర్ నీ ప్రశ్నించారు మాజీ ఎమ్మెల్యే. కావలి మున్సిపాలిటీ పరిధిలో టీడీపి బీజేపీ, జనసేనా పార్టీ వాళ్ళ లేఅవుట్ లు ఆక్రమణ లు చెయ్యలేద అని ప్రశ్నించారు... మేము అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా సరే ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లుగా మా దృష్టికి తీసుకురావాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. కానీ ఆరోజు ప్రభుత్వ భూమి ఎక్కడ లేదని చెప్పిన అధికారులకు ఈరోజు 125 ఎకరాలు ప్రభుత్వ భూమి ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు... తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూమి కబ్జా అయిందని లే అవుట్ లో ప్రవేశించి హడావుడిగా కాలవలు తీసి స్థలాలు కొనుక్కున్న వారిని భయభ్రాంతులకు గురి చేశారన్నారు.. ఎంతో కష్టపడి పేద ప్రజలు మరియు రిటైర్ అయిన వారు ఉద్యోగస్తులు తమ రిటైర్మెంట్ అమౌంట్ పిఎఫ్ అమౌంట్ బ్యాంక్ లోన్ ద్వారా ఇండ్లు కట్టుకుందాము కదా అని లేఔట్ లో స్థలాలు కొనుక్కుంటే ఈ విధంగా ఆధారాలు లేకుండా కాలవలు తీసి కొనుక్కున్న వారిని ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రామాయపట్నం పోర్టును ఫైనల్ స్టేజికి తీసుకురావడం జరిగిందని మరియు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సదరు ఫిషింగ్ హార్బర్ ను వర్చువల్ విధానంలో కాకుండా స్వయంగా వచ్చి ప్రారంభించి మత్స్యకారులకు అంకితం చేస్తామని తెలిపినందుకు ప్రారంభోత్సవం ఆలస్యం అయిందని ఇంతలో ప్రభుత్వం మారడంతో ప్రస్తుత ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు.. అలాగే కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై ప్రభుత్వం వ్యక్తులపై విష ప్రచారాలకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. అంతేకాకుండా సోషల్ మీడియా వారిపై అక్రమ కేసులు పెట్టడాన్ని ధైర్యంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ వైఎస్ఆర్ సీపీ పట్టణ, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఆదికవి నన్నయలో ఘనంగా... సాంస్కృతిక వైభవం సదస్సు

**కథన శక్తిని పెంపొందించుకోవాలి**

**జె.ఎన్.యూ వీసీ శాంతి ధూళిపూడి పండిట్**

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 07 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంగ్ల విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర





సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్(కాప్స్) విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న 'ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం - సదస్సు' గురువారం ప్రారంభమైంది. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్, వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కాప్స్ ప్రెసిడెంట్ ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్, కాప్స్ వైస్ ప్రెసిడెంట్ ఆచార్య జి. నాగేశ్వరరావు, సదస్సు కన్వీనర్లు ఆచార్య కె శ్రీ రమేష్, ఆచార్య డి జ్యోతిర్మయి, అటవీ శాఖ రిటైర్డ్ ఆఫీసర్ నళినీ మోహన్ లు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ మాట్లాడుతూ తెలుగు వైభవాన్ని భారత దేశంతో పాటు ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్నారు. దేశంలో భాషాభిమానం ఎక్కువగా ఉన్నవారిలో తమిళనాడు మొదటి స్థానంలో ఉందన్నారని, తెలుగు వారు అటువంటి భాషాభిమానాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సుప్తమైన జాతిని జాగృతం చేయడంకోసం గత వైభవ స్మరణం ఎంతో అవసరమన్నారు. కందుకూరి, గురజాడ వంటి మహనీయులు మన సంస్కృతిలో భాగమని అన్నారు. ఇటువంటి మహనీయులను స్మరించుకుంటూ భవి తరాలకు మన సంస్కృతిని అందిస్తూ, వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో భాష, సాహిత్యం, ఇతిహాసాలు వాయిస్ టూ వాయిస్ జరిగిన కమ్యూనికేషన్ ఎక్కువగా ఉందని, లిఖిత పూర్వకంగా ఉన్న సంస్కృతి తక్కువగా ఉందన్నారు. మన రిజినల్ లో ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవడానికి ఈ సదస్సు చక్కని వేదిక అవుతుందని, దీనిలోని ప్రధాన అంశాలను సమాజానికి అందించే విధంగా డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. జానమంటే డిగ్రీ కాదోయ్ - జ్ఞానమంటే ప్రపంచానికి ఉపయోగపడే యువశక్తిని తెలియజేయడమే అని గురజాడ మాటలు గుర్తుచేస్తూ ప్రస్తావించారు.రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎక్కువ అనుబంధ కళాశాలలతో రాష్ట్రంలోనే పెద్ద విశ్వవిద్యాలయంగా ఉందన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం సంస్కృతికి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నో భాషా, సాహిత్యం, సంస్కృతి, జానపద సెమినార్లకు నన్నయ విశ్వవిద్యాలయం వేదిక అయిందన్నారు.కన్వీనర్లు ఆచార్య కె.రమేష్, ఆచార్య డి జ్యోతిర్మయి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు వివిధ దశలలో జరిగిన విభజనల నేపథ్యంలో మన సంస్కృతి మరుగున పడుతూ వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతిలో భాగమైన అవధానం, దండకం, శతకం, పద్యకవిత్వం వంటి సాహిత్య ప్రక్రియలు, కూచిపూడి, ఆంధ్రనాట్యం, దింసా గిరిజన నృత్యాలు వంటి జానపద, సాంప్రదాయ నృత్య రీతుల అవిర్భావం, విస్తృతి పై చర్చించేందుకు ఈ సదస్సు దోహదపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. కాప్స్ ప్రెసిడెంట్, ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ఉపాధి అవకాశాలు నేపథ్యంలో సామాజిక అంశాలను విస్మరిస్తున్నారని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ చాలా గొప్పవి కానీ సామాజిక అంశాలు మానవ మనుగడకు ఎక్కువ మేలు చేస్తాయన్నారు. ఒకప్పుడు కోరంగి నౌకా నిర్మాణ కేంద్రమని, విదేశాలలో ఇండియన్స్ ను కోరంగీలు అనే వారని అట్టి వైభోగం నేడు కనుమరుగు అవుతుందన్నారు.ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్, కాప్స్ వైస్ ప్రెసిడెంట్ ఆచార్య జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ, కాప్స్ మధ్య ఎంవోయూ లో భాగంగా భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కరోనా తరువాత భారత్ ఔన్నత్యం, కషాయం ప్రయోజనాలు ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు.అటవీ శాఖ రిటైర్డ్ ఆఫీసర్ నళినీ మోహన్ మాట్లాడుతూ సాహిత్య, కళారంగాలకు అనువైన భాషగా తెలుగు భాష ఉందన్నారు. యువత సాహిత్య, సాంస్కృతిక, కళా రంగాల్లో పట్టు సాధించాలన్నారు.

# పర్యాటక కేంద్రాలలో డస్ట్ బిన్ లు ఏర్పాటు

**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్**


**పాడేరు నవంబర్ 07సూర్య న్యూస్:** పర్యాటక ప్రాంతాల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. గురువారం ఐటీడీఏ కార్యాలయం



నుండి పాడేరు,అనంతగిరి, అరకు వ్యాలీ, చింతపల్లి తాసిల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యటన ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని సూచించారు. పర్యాటకులు ప్లాస్టిక్ సంచులు, వాటర్ బాటిల్స్ వెంట తీసుకు రాకుండా నియంత్రించాలని చెప్పారు. ప్లాస్టిక్ ను నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం

**గుత్తి నవంబర్ 06 సూర్య న్యూస్** గుత్తి మునిసిపల్ ఆఫీసు ద్వారా గుత్తి పట్టణ పరిధి ప్రజలకు సేవలను మరింత చేరువ చేయుటకు గాను నిర్వహించిన "డయల్ యువర్



కమీషనర్" కార్యక్రమంలో వచ్చిన ఎనిమిది వినతులకు చర్యలు చేపట్టుటలో భాగంగా వినతులు వచ్చిన వార్డుల యందు పర్యటించి వాటర్ సప్లై, శానిటేషన్, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ క్లినింగ్ వంటి వినతులపై మునిసిపల్ వర్కర్ సిబ్బంది ద్వారా పరిష్కార చర్యలు చేపట్టారు. %గ%.వీరారెడ్డి కాలనీ లో పర్యటించిన కమీషనర్ కాలనీ వాసులను సమస్యలు ఆడిగి తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. తమ వినతులు తెలుసుకుని తమ ఏరియాల యందు ప్రత్యక్ష సందర్శన చేసి చర్యలు చేపట్టుటకు వచ్చిన కమీషనర్ కి, మునిసిపల్ అధికారులకు, సిబ్బందికి వినతిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది, స్ట్రీట్ లైటింగ్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ కార్డు కలిగి అర్హత ఉన్న వారందరూ దీపం పథకం-2

**ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం ను సద్వినియోగం చేసుకోండి: జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు నవంబరు 07 సూర్య న్యూస్** రైస్ కార్డ్ కలిగి అర్హత ఉన్న వారందరూ దీపం పథకం-2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం) ను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో దీపం పథకం-2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం) కార్యక్రమం పై జాయింట్ కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ ఒకటో తారీకు నుండి దీపం పథకం-2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం) కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని ఈ పథకాన్ని అర్హత కలిగిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కూడా దీపం పథకం అమల్లో ఉండేది అందుకొరకే ఇప్పుడు ఈ పథకానికి దీపం-2 అని అనడం జరుగుతుందన్నారు. పథకానికి సిక్స్ స్టెప్స్ వాల్యుయేషన్ ఉందని అనగా ల్యాండ్, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్పోర్ట్, ఇన్కమ్ టాక్స్, ఇంటి పన్ను, తదితర వాటిని పరిగణములోకి తీసుకొని ఆ తర్వాత అర్హత నిర్ణయించడం జరుగుతుందన్నారు. గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ కనెక్షన్ కు రైస్ కార్డును, ఆధార్ కార్డును, అనుసంధానం చేసుకోవాలన్నారు. గ్యాస్ ఏజెన్సీల దగ్గర ఈ కేవైసీ కచ్చితంగా చేసుకోవాలని అన్నారు. 1967 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఎవరు అర్హత కలిగి ఉన్నారు, ఎవరికి అర్హత లేదు అన్న విషయాలను ఈ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. మార్చి నెల 31 వ తారీకు వరకు సిలిండర్ బుక్



చేసుకోవచ్చన్నారు. సిలిండర్ ఖాళీ కాకముందే బుక్ చేసుకుంటే ఖాళీ సిలిండర్ ఇవ్వనిదే కొత్త సిలిండర్ ఇవ్వడం జరగదని అందుకొరకే ఖాళీ సిలిండర్ ఉన్నప్పుడే బుక్ చేసుకోవాలని తెలియజేశారు. సిలిండర్ బుకింగ్ ఎప్పటి లాగానే ఆన్లైన్ ద్వారా గాని, నేరుగా ఏజెన్సీ వారి ద్వారా గాని బుక్ చేసుకోవచ్చు అన్నారు. వినియోగదారుల డాటా ప్రభుత్వం వద్దనే ఉంటుంది, అర్హత ఉన్న వారికి ఈ పథకం కచ్చితంగా వర్తిస్తుందని అన్నారు. సిలిండర్ డెలివరీ టైమ్ లో అమౌంట్ చెల్లించవలసి ఉంటుంది, తరువాత వారి ఆధార్ లింక్ కలిగిన బ్యాంకు ఖాతాలో 24 గంటల నుండి 48 గంటలలోపు అమౌంట్ జమ అవుతుందన్నారు. మన జిల్లాలో ఇప్పటివరకు 4,72,851 మంది అర్హత కలిగిన వారు ఉన్నారని. ఇందులో ఈకేవైసీ చేసుకొని వారు సాంకేతిక లోపంతో ఇబ్బంది ఉన్నవారు, ఈ కేవైసీ చేయించుకుంటే వెంటనే ఎలిజబుల్ లిస్టులో వారి పేరు నమోదు అవుతుందన్నారు. ఈ పథకం అమలు చేసి టైం అయిపోయిందని ఎవరు అనుకోవద్దు అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు %ుూజూ% లో 19518 సిలిండర్లు బుక్ చేసుకోగా 11589 సిలిండర్లు డెలివరీ జరిగినవి, %ూజూ% లో 25024 సిలిండర్లు బుక్ చేసుకోగా 4647 సిలిండర్లు డెలివరీ అయినవి, %ధీజూ% లో32811 సిలిండర్లు బుక్ చేసుకోగా 16323 సిలిండర్లు డెలివరీ అయినవి, మొత్తంగా తీసుకుంటే 77353 సిలిండర్లు బుక్ చేసుకోగా ఇప్పటికీ 32559 సిలిండర్లు డెలివరి కాబడినవి అని జాయింట్ కలెక్టర్ అన్నారు. లబ్ధిదారులు సిలిండర్ లను ఇంటిలో వంటలకే వినియోగించుకోవాలని, అలా కాకుండా కమర్షియల్ గా వినియోగించుకున్నట్లయితే వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ అన్నారు.

# మున్సిపాలిటీలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలి

**:సామాజికవేత్త కర్లపాటి**

**జగ్గయ్యపేట నవంబర్07 సూర్యన్యూస్** భారత రాజ్యాంగాన్నానుసరించి ప్రతి పట్టణ స్థానిక సంస్థ వార్డు కమిటీలను విడిగా ఏర్పాటు చేయాలని నిర్దేశించినప్పటికి మున్సిపాలిటీలలో ఆమలు కాకపోవటం దురదృష్టకరమని కర్లపాటి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు అన్నారు.ఈ మేరకు గురువారం జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ రామ్మోహన రావు కు వార్డు కమిటీల ఏర్పాటుకై వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కౌన్సిల్ మొదటి సమావేశం నుండి మూడు నెలల లోపు ప్రతి మున్సిపల్ వార్డుకు ఒక వార్డ్ కమిటి ఏర్పాటు చేయాల్సి ఉండగా నేటికి అమలుకు నోచుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కు, మున్సిపల్ శాఖ మాత్యులు పి నారాయణకు మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు మెరుగైన పాలనను నిర్ధారించడానికి ఈ విషయంపై చర్య తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంచడానికి ఈ కమిటీలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి రాయపూడి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ లో కోవూరుకు... జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలి

**నెల్లూరు/ కోవూరు నవంబర్ 07 సూర్య న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ కోవూరు జేబీఆర్ ఉన్నత పాఠశాల పిల్లలు గేమ్స్ కి పాల్గొన్నారు.మన్యం జిల్లా



పార్వతీపురం నందు జరిగిన 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో %జీదీ=% ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు %ూ% సాత్విక్ %ూ% ప్రీతి ఆర్చరీ విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనారు, ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ శివుని నరసింహారెడ్డి గారు పాల్గొని ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు 10, 000లు ప్రోత్సాహక బహుమతి అందించి జాతీయస్థాయిలో కోవూరు కు మంచి పేరు తీసుకురావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం సందర్బంగా పంచారామాలకు, శ్రీశైలం, అరుణాచలం క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**కావలి నవంబర్ 07 సూర్య న్యూస్** కార్తీకమాసం సందర్భంగా భక్తులు మరియు ప్రజల కోరిక మేరకు ప్రముఖ శైవక్షేత్రాలైన పంచారామాలు, శ్రీశైలం, అరుణాచలం లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు.



శ్రీశైలం నందు వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దర్శనార్థం,కావలి డిపో నుండి ప్రత్యేక బస్సులు నవంబర్ మాసం ఆదివారాలు అనగా 10, 17, 24 తేదీలలో కావలి నుండి బయలుదేరి, సోమవారం స్వామి దర్శన అనంతరం శ్రీశైలం నుండి తిరిగి కావలికి బయలుదేరును.టికెట్ ధర పోను రాను 850 రుపాయలు మాత్రమే అని, నెంబర్ 94472 తో ఆన్లైన్ రిజర్వేషన్ పొందవచ్చని వివరించారు.కార్తీకమాసం సందర్భంగాఅరుణాచలం గిరి ప్రదక్షిణ కొరకు,నవంబర్ 14వ తేదీ నాడు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామని సర్వీస్ నెంబర్ 94472 ఆన్లైన్ రిజర్వేషన్ పొందవచ్చని,టికెట్ ధర పోను రాను 1400 రూపాయలు అని అన్నారు.పంచారామ క్షేత్రాలైన అమరారామం - అమరేంద్రుని ప్రతిష్ట ( అమరావతి ) సోమరామం - చంద్రుని ప్రతిష్ట, భీమవరం ( పశ్చిమగోదావరి ) క్షిరారామం - మహా విష్ణువు ప్రతిష్ట, పాలకొల్లు ( పశ్చిమ గోదావరి ) ద్రాక్షారామం -దక్షుని ప్రతిష్ట, ద్రాక్షారామం ( తూర్పు గోదావరి ) కుమారారామం - కుమారస్వామి ప్రతిష్ట సామర్లకోట(తూర్పుగోదావరి)సోమవారం ఒకే రోజులో దర్శనం చేసుకునే విధంగా నవంబర్ 10,17, 24 తేదీలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, ఆదివారం రాత్రి కావలి నందు బయలుదేరి, సోమవారం పంచారామ క్షేత్రాల నందు దర్శనం చేసుకుని స్వామి వార్ల ఆశీస్సులు పొందగలరని అయన పేర్కొన్నారు. టికెట్ ధర 2200 రూపాయలు, రిజర్వేషన్ సర్వీస్ నెంబర్ 95030 అని,టికెట్ బుకింగ్ చేసుకోదలచిన వారు www.apsrtconline.in నందు, లేదా కావలి బస్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ లో కూడా టిక్కెట్లు పొందవచ్చని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు వివరించారు.ఇతర వివరాలకు 9493913989 ( ట్రాఫిక్ సూపరింటెండెంట్ ) 9966009395 (అసిస్టెంట్ మేనేజర్ - ట్రాఫిక్ ) లను సంప్రదించాలని అయన కోరారు.

# జిల్లాలో సుమారు 80 కోట్లతో... ఉపాధిహామీ పథకం కింద పలు అభివృద్ధి పనులు

**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశం.. పలు మండలాల్లో పర్యటించిన కలెక్టర్ ఆనంద్**

**ఉదయగిరి నవంబర్ 07సూర్య న్యూస్ :** జిల్లాలోని కలిగిరి, వింజమూరు, జలదంకి మండలాల్లో సుమారు 80 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద పలు అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు.గురువారం ఉదయం కలిగిరి, వింజమూరు, జలదంకి మండలాల్లో పర్యటించిన కలెక్టర్, ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. తొలుత కలిగిరి మండలం వెలగపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్ (మినీ గోకులం) పనులను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద మంజూరై సాగులో ఉన్న నిమ్మ తోటను కలెక్టర్ పరిశీలించారు. నిమ్మ తోట పంటకాలం, దిగుబడి, మార్కెటింగ్, ఆదాయం మొదలైన విషయాలను రైతు వినోదమ్మను అడిగి తెలుసుకున్నారు. ఈ నిమ్మ తోటకు డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వింజమూరు మండలం నంది గుంటలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. నంది గుంటలోని అంగన్వాడీ ప్రీ ప్రైమరీ కేంద్రాన్ని సందర్శించి పలు రిజిస్టర్లు తనిఖీ చేశారు. విద్యార్థుల బరువు, ఎత్తు పరిశీలించారు. మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులు కలిసి భోజనం చేశారు.అనంతరం జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారంలో అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతున్నాయని, 80 కోట్లతో సిమెంట్ రోడ్లు, మినీ గోకులాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ కూడా రెండు నెలల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. 1300 పైగా మినీ గోకులాలు చేసామని, సుమారు వందకు పైగా పూర్తి అయినట్లు కలెక్టర్ చెప్పారు. మిగిలినవి కూడా త్వరలో పూర్తి చేసి పశువుల సంరక్షణకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఎక్కువ మంది కూలీలు పాల్గొనేలా అందరూ అవగాహన కల్పించాలని, దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కువగా మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాలోని 500 అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మొదలయ్యాయని, మరుగుదొడ్ల మరమ్మతులు, నూతన మరుగుదొడ్ల మంజూరు చేపడుతున్నట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక దృష్టి సారించాయని, ఇప్పటికే జిల్లాలో 2800కు పైగా రకరకాల పనులకు మంజూరు ఉత్తరం ఇచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ పనులన్నీ కూడా వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగా భవాని, పంచాయతీరాజ్ ఎస్ ఈ అశోక్ కుమార్, కలిగిరి ఎంపీడీవో ప్రత్యూష, తాహాశీల్దార్ రవీంద్రబాబు, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## లాభాపేక్ష లేని సంస్థలకు
# దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు నవంబర్0 7సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న అన్ని ఎన్ జి ఒ లు, సి ఎస్ ఆర్ మంజూరు చేసే కంపెనీలు మరియు లాభాపేక్ష లేని సంస్థల నుండి జిల్లా పరిపాలనలో చేరి అర్థవంతమైన మార్పును సృష్టించేందుకు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ఫోరమ్ కు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థలు ఈ ఎన్ జి ఒ ఫోరమ్ లో చేరడానికి స్వాగతిస్తునమని పెర్కున్నారు. ఈ నెల 8 తేది నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమవుతుందిని చెప్పారు. నమోదు చేసుకోవడానికి 20 తేది వరకు గడువు వుందిని చెప్పారు. రిజిస్టరేషన్ల కోసం అన్ని లాభాపేక్ష లేనివారు చెల్లుబాటు అయ్యే ఎన్ జి ఒ దర్పన్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలిని , ఏదైనా ప్రభుత్వం నుండి గతం లో గ్రాంట్ పొందిఉండాలని పెర్కున్నారు. స్వచ్ఛంద సంస్థలు గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో చురుకుగా నిమగ్నమై ఉండాలి పెర్కున్నారు. ఏవైనా సందేహాల కోసం నారాయణరెడ్డిని 8106797474 మొబైల్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.


## పెన్నా సిమెంట్ ప్రజాభిప్రాయ సేకరణ పై
# హైకోర్టులో ముగిసిన వాదనలు

**ప్రజాభిప్రాయ సేకరణ జరుపుకోండి...పిటిషనర్ అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించండి..హై కోర్టు**

**రీట్ పిటిషన్ దాఖలు చేసిన నక్క శ్రీనివాస్**

**తీర్పు వెలువరించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి**

**మిర్యాలగూడ నవంబర్ 07 సూర్యవెలుగు న్యూస్** మిర్యాలగూడనియోజకవర్గ దామరచర్ల మండలం గణేష్ పాడు వద్ద ఉన్న పెన్నా సిమెంట్ కర్మాగారం రెండవసారి నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలంటూ సామాజిక కార్యకర్త నక్క








శ్రీనివాస్ వేసిన పిటిషన్ పై బుధవారం హైకోర్టు తీర్పు వెలువరించింది. నోటిఫికేషన్ లో ప్రకటించిన విధంగా 12వ తారీఖున యధావిధిగా ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, అదేవిధంగా అభ్యంతరాలు వ్యక్తం చేసిన పిటిషనర్ నక్క శ్రీనివాస్ కు ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో అతను తెలిపిన అభ్యంతరాలను నివృత్తి చేసేలా అవకాశం కల్పించాలని, అతని అభ్యంతరాలను పూర్తిగా రికార్డు చేసి, కేంద్ర ప్రభుత్వానికి నివేదించిన పంపించాలి పిటిషనర్ అభ్యంతరాలు చట్ట ప్రకారం పూర్తిగా పరిష్కరించబడతాయని అటుపైన అనుమతుల వ్యవహారం కొనసాగుతుందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే, జస్టిస్ జె. శ్రీనివాస్ రావు లు తీర్పు వెలువడించారు. పిటిషనర్ తరుపు న్యాయవాది కరుణాకర్ రెడ్డి, ప్రణవ్ మునిగల వాదనలు వినిపించారు. పెన్నా సిమెంట్ దాని అనుబంధ చాణిక్య సిమెంట్స్ లైవ్ స్టోన్ మైన్ యొక్క సామర్థ్యాన్ని సంవత్సరానికి1.5 మెట్రిక్ టన్నుల నుండి 1.8 మెట్రిక్ టన్నులకు పెంచుకునేందుకు ఈనెల 12న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేశారు.దానిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యం పాడు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్ గతంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు వైద్య విద్య మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యాలు కల్పిస్తామంటూ నికిత పూర్వక హామీ ఇచ్చిన పెన్నా యాజమాన్యం వాటిని అమలు చేయకుండానే మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే అంతవరకు ప్రజాభిప్రాయ సేకరణ నిలుపుదల చేయాలంటూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు తన తీర్పుని వెల్లడించింది. ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ కర్మాగార యాజమాన్యం ఇప్పటికే నిర్దేశించిన భూమితో పాటు సమీపంలో ఉన్న ఆటవి భూమిని కూడా ధ్వంసం చేసి ఇదేచ్ఛగా మైనింగ్ కు పాల్పడుతున్నారని, పొల్యూషన్ నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో విపరీతమైన కాలుష్యంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ రోజు అందరి సమక్షంలో తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తానని తెలిపారు.

## కనక దుర్గ వైన్ షాపు ఎదుట మృతుని బంధువుల ఆందోళన

**న్యాయం చేయాలని మృతుని బార్య వేడుకోలు**

**మహబూబాబాద్ నవంబర్ 07 సూర్య న్యూస్:** బయ్యారం కనకదుర్గ వైన్ షాపు ఎదుట మృతుని భార్య ,బందువులు వైన్ షాపు షెట్టర్ మూసి ఆందోళన వ్యక్తం చేసిన సంఘటన



మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సంతులాల్ పోడుతండా గ్రామానికి చెందిన బానోతు ప్రేమ్ కుమార్ గత 2022 ఫిబ్రవరి 23వ తారీఖున మండలంలోని సిండికేట్ వైన్ షాపులలో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని భార్య బానోతు రాజేశ్వరి సిండికేట్ వైన్ నిర్వాహకులు మృతుడి మరణానికి వెలకట్టి లక్షన్నర రూపాయలు ఇస్తామని మాట ఇచ్చి మృతుడు చనిపోయిన రోజున 50 వేల రూపాయలు ఇచ్చి ముఖం చాటేశారని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి మృతుడికి న్యాయం చేయకపోవడంతో బుధవారం వైన్ షాప్ ఎదుట మృతుని భార్య వారి బంధువులు ధర్నానిర్వహించారు.కుటుంబానికి న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారని ఆనాడు పోలీసు స్టేషన్ లో కేసు కాకుండా షెటిల్మెంట్ చేసి ,ఇప్పుడు లిక్కర్ డాన్ మాట దాట వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయం జరుగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్థామని హెచ్చరించారు. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది వారిని అక్కడి నుండి తరలించారు.దీనిపై కనకదుర్గ వైన్ షాపు గుమస్థా కత్తి జంపన్నను వివరణ కోరగా గతంలో ఉన్న వైన్ షాపులలో పనిచేసిన మృతుడు ప్రేమ్ కుమార్ కారు ప్రమాదంలో మరణించిన రోజు కుటుంబానికి యాభై వేలు ఇచ్చామని ,ఆనాడు ఉన్న సిండికేట్ వైన్ యాజమాన్యం నిర్వహకులు ఇప్పుడు లేరని , మృతుని బంధువులు ఆ సమయంలో వస్థే న్యాయం చేసే వారమని, ఇప్పుడు పాత వైన్ షాపుల వారు లేరని ,అంతకు మించి నాకు ఏమి తెలియదని బదులిచ్చారు.

# దీపం 2.0 ఉచిత గ్యాస్ నమోదు గడువు మార్చి 31

**జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ**



**పాడేరు నవంబరు 07 సూర్య న్యూస్:** పేదలకు ఆర్థికంగా మేలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం 2.0 ఉచిత గ్యాస్ పొందడానికి వచ్చే మార్చి 31 లోగా లబ్దిదారులు ఇకెవైసి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ స్పష్టం చేసారు. ఉచిత గ్యాస్ పంపిణీ ఇకెవైసీపై గురువారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు... అర్హులైన లబ్దిదారులకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు సరఫారా చేస్తారని చెప్పారు. లబ్దిదారులకు ఆధార్ కార్డు, రైస్ కార్డు, ఎల్.పి.జి కనెక్షను ఉండి ఇకెవైసీ చేసుకోవాలని పేర్కొన్నారు. గ్యాస్ డోర్ డెలివరీ సిబ్బంది తో ఇకెవైసీ చేసుకునే అవకాశం ఉందన్నారు. లబ్దిదారులు ముందుగా నగదు చెల్లించి గ్యాస్ సిలెండర్ విడిపించుకోవాలని చెప్పారు. సిలెండర్ తీసుకున్న తరువాత 48 గంటల్లో లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. దీపం, సి ఎస్ ఆర్, సాదారణ కనక్షన్లు, ఉజ్వల్ కనక్షన్లు కలిగిన లబ్దిదారులకు దీపం పథకం 2.0 ఉచిత గ్యాస్ పంపిణీ వర్తింప చేస్తామన్నారు. ఏప్రిల్ నెల నుండి జూలై వరకు 1, ఆగస్టు నుండి నవంబరు వరకు 1, డిసెంబరు నుండి మార్చి నెల వరకు 1 సిలెండరును సరఫారా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 23 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 2 లక్షల 28 వేల 955 గ్యాస్ కనక్షన్లు ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు 1లక్ష 46 వేల 508 మంది లబ్దిదారులకు ఇకెవైసీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో 34 ఇకెవైసీ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసామని చెప్పారు. అవసరమైన చోట అదనపు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి ఎస్ ఓ బి. గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విక్టరీ వెంకటరెడ్డి జన్మదిన రోజున
# పేదలకు రగ్గులు పంపిణీ

**ఆత్రేయపురం నవంబర్07 సూర్య న్యూస్:** చలికాలం వచ్చిందంటే చాలు కొంతమంది పేద వృద్ధులు ఎవరు చూడక బహిరంగ ప్రదేశాలలో పడుకుని చలితో ఇబ్బంది పడుతూ



ఉంటారు. అటువంటి వారికి తోచినంత సహాయం అందించి దుప్పట్లు పంపిణీ దాతలు చేస్తూ ఉంటారు. అలాంటి సేవా కార్యక్రమమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని అనూస్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుంది . రావులపాలెం విక్టరీ గ్రూప్స్ అధినేత, సి ఆర్ సి రూపశిల్పి విక్టరీ వెంకటరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన సౌజన్యంతో 50 మంది పేదలకు శీతాకాలంను దృష్టిలో ఉంచుకుని రగ్గులను అను స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విక్టరీ బద్రి, లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ కృష్ణ, అనూస్ అధ్యక్షురాలు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత స్కౌట్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే

**పాడేరు నవంబర్ 07సూర్య న్యూస్:** భారత స్కౌట్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే పురస్కరించుకుని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు ,తలారి సింగి లో






నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కుమారి రజిని విద్యాశాఖ ఏడి గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రామారావు గారు తలారి సింగి పాఠశాల విద్యార్థులు కేజీబీవీ లెగిసిపల్లి కేజీబీవీ హుకుంపేట మరియు శ్రీ గౌతమి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి స్కౌట్ అండ్ గైడ్ సంబంధించి చక్కటి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ స్కౌట్ అండ్ గైడ్ వల్ల మంచి క్రమశిక్షణ అలవర్తోందని తద్వారా మంచి పౌరులుగా ఎదగడానికి సహకరిస్తుందని తెలియజేయడం జరిగింది అలాగే డిప్యూటీ డైరెక్టర్ కుమారి రజిని మాట్లాడుతూ పిల్లలు రేపటి పౌరులుగా ఉండాలంటే క్రమశిక్షణతో పాటు చక్కటి మంచి అలవాట్లు అలవార్చుకోవాలని తెలియజేసి ఉన్నారు అలాగే విద్యాశాఖ ఏడి వినయ్ మోహన్ రావు పిల్లలను ఉద్దేశించి తనం చిన్ననాటి స్కౌట్ అండ్ గైడ్ లో తీసుకున్నటువంటి శిక్షణ కార్యక్రమాన్ని గుర్తు చేసుకున్నారు అలాగే ఈ కార్యక్రమానికి స్కౌట్ అండ్ గైడ్ జిల్లా సెక్రటరీ బాక లవకుశ షరీఫ్ బిలస్కార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయతీగా వ్యవహరించినందుకే
# ఎస్పీ హర్షవర్ధన్ రాజు బదిలీ

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే రాచమల్లు**

**ప్రొద్దుటూరు నవంబర్0 7సూర్య న్యూస్** నిజాయతీగా వ్యవహరించినందుకే వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ను ఉన్నఫలంగా, అర్ధాంతరంగా అకారణంగా బదిలీ అయ్యారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి నివాసంలో ఏర్పాటు



చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాయితీగా పనిచేస్తూ, అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు కృషి చేసిన ఎస్పీ కి కూటమి ప్రభుత్వం ఇచ్చిన కానుక కనీసం ఆయన పదవి బాధ్యతలు చేపట్టి నాలుగు నెలలు కూడా పూర్తి కాకుండానే బదిలీ చేయడం అన్నారు. ఎందుకు అర్ధాంతరంగా జిల్లా ఎస్పీని బదిలీ చేయాల్సి వచ్చిందని తాను ప్రభుత్వాన్ని ఈ జిల్లా ప్రజల పక్షాన తాము ప్రశ్నించారు. ఐఏఎస్ లను, ఐపీఎస్ లను రెండు సంవత్సరాల కాలం పూర్తయిన తర్వాత బదిలీ చేస్తారని, లేదా లంచగొండి, అవినీతిపరులను, అసమర్ధుడై, లా అండ్ కంట్రోల్ చేయలేకపోతే త్వరగా బదిలీ చేస్తారని, ఇవేవీ జిల్లా ఎస్పీకి వర్తించవని జిల్లా ప్రజలను ఎవరిని అడిగినా చెబుతారని స్పష్టం చేశారు. ఎస్పీ గా హర్షవర్ధన్ రాజు వచ్చిన తర్వాత జూదం, అసాంఘిక కార్యక్రమాలను 4 నెలల కాలంలోనే 80 శాతం అరికట్టారని, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, అందరికీ సమానంగా చట్టాన్ని వర్తింపజేశారని వివరించారు. ఇది జిల్లాలోని టిడిపి ఎమ్మెల్యేలకు నచ్చలేదని, అదే కాకుండా వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు ఎస్పీ సహకరిస్తే మంచివారిని, ఇది చేస్తే ఈ ఎస్పీ మన ఎస్పీ అని, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తే ఆ ఎస్పీ మన ఎస్పీ కాదనేది కూటమి నాయకుల పంతా అని, అందుకే ఎస్పీ హర్షవర్ధన్ రాజు నాలుగు నెలలకే బదిలీ అయ్యారని విమర్శించారు. ఈ సమావేశం లో ఎంపిపి శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, గరిశపాటి లక్ష్మిదేవి, సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు భీమనిపల్లె నాగరాజు, ద్వార్శల భాస్కర్ రెడ్డి, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగదర్తి

**దగదర్తి నవంబర్ 07 సూర్య న్యూస్** వెలుపోడు గ్రామ సచివాలయం పరిధిలో క్యాన్సర్ వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం సదస్సు లో దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అలైఖ్య



క్యాన్సర్ గురించి ముందస్తు పరీక్షలు ద్వారా క్యాన్సర్ ను గుర్తించి నయం చెయవచ్చునని తెలియజెశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అలైఖ్య మరియు సూపర్ వైజర్ విజయమ్మ ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గోన్నారు.

# రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ...హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి**

**గోరంట్ల నవంబర్ 07 సూర్య న్యూస్ :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు ఆలోచనతో గతంలోని విద్యుత్ సంస్కరణలకు అమలకు శ్రీకరం చుట్టాడని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు, గురువారం గుంటూరు జిల్లా నుండి తాళ్లాయపాలెంలో రూ. 505 కోట్లతో నిర్మించిన 400/220 కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు, ఇదే ప్రాంగణం నుండి రూ. 702 కోట్లతో నిర్మించిన 5 సబ్ స్టేషన్లు ప్రారంభించి, రూ. 4,665 కోట్లతో చేపట్టనున్న 14 ఏపీ ట్రాన్స్ కో పనులకు వర్చువల్ గా మంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు ,పెనుగొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలంలోని బి. గొల్లపల్లి గ్రామంలో 220/132 కె.వి. విద్యుత్ ఉపకేంద్రం, వర్చువల్ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభించారు, గోరంట్లలోని బి. గొల్లపల్లిలో వర్చువల్ కార్యక్రమాన్ని వీక్షించేందుకు పాల్గొన్న రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి, కలెక్టర్ టీఎస్ చేతన్,ఆర్ డి ఓ సువర్ణ ,తహసిల్దార్ మారుతి, ఎంపీడీవో నరేంద్ర కుమార్,ఏపీ ట్రాన్స్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూనాణ్యమైన విద్యుత్ అందించుట. ఓల్టేజి హెచ్చు తగ్గుల సమస్యలు,విద్యుత్ ప్రసార నష్టములు పరిష్కారం వ్యవసాయానికి పగటి పూట 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6 వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టు లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని అదేవిధంగా గోరంట్ల లో 78.98 కోట్ల రూపాయలు తో విద్యుత్ ఉపకేంద్రం ను ప్రజలకు అందుబాటులో కి తెచ్చామని మంత్రి సవితమ్మ అన్నారు. ఈ సబ్ స్టేషన్ వల్ల గోరంట్ల,చిలమత్తురు,పుట్టపర్తి మండలాల్లో 1,50,000 మంది కి వినియోగదారులకు లబ్ధి పొందుతుందని మంత్రి తెలియచేసారు. ఈ ప్రాజెక్టు



ప్రధానముగా ఈ ప్రాంతంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రంగము, అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారుకేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, పర్యావరణహితమైన సౌర మరియు పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటును ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయని అందులో భాగంగా శ్రీసత్యసాయి మరియు అనంతపురము జిల్లా పరిసర ప్రాంతాలలో ఉత్పత్తి అయిన సౌర మరియు పవన విద్యుత్తు ఆంధ్రప్రదేశ్ గ్రిడ్ కు అనుసంధాన పరచుటకు ఈ విద్యుత్ ఉప కేంద్రము నిర్మించబడినదని తెలియచేసారు. ఈ ప్రాంత పరిధిలోని గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరములను తీర్చుటకు 33 కె.వి. ఫీచర్స్ ను కూడా మంజూరు చేయబడి ఉన్నదన్నారు, త్వరలో ఈ పనులు కూడా చేపట్టి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి అన్నారు. అనంతరం హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి మాట్లాడుతూ ఎక్కడైతే పవర్ ఉంటుందో అక్కడ అభివృద్ధి చెందుతుందని, ఈ సబ్ స్టేషన్ వల్ల పారిశ్రామిక వాడాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు, మడకశిర ప్రాంతంలో త్వరలో కొత్త పారిశ్రామిక వాడలు రానున్నాయని పేర్కొన్నారు, ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందని, రైతులకు, పవన్ విద్యుత్, సౌర విద్యుత్తులపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సత్య సాయి జిల్లాలో అపారమైన భూమి ఉన్నదని, పవన్ విద్యుత్తు, సౌర విద్యుత్తు ఏర్పాట్లు కొరకు రైతులు ముందుకు వచ్చారంటే వారికి మంచి ఆదాయం లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు, కర్ణాటకలో రైతులు మంచి ఆదాయం పొందుతున్నారని తెలిపారు, జిల్లాలోని అన్ని పంచాయతీలలో పంచాయతీలో ఆమోదములతో పవన్ విద్యుత్, సౌర విద్యుత్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సౌర వనరును సమగ్రంగా సంపూర్ణంగా వినియోగించుకోగలిగితే విద్యుత్ కొరతను అధిగమించ వచ్చునని తెలిపారు. 2024 సంవత్సరం నందు ప్రభుత్వం సౌర విద్యుత్ ఏర్పాటు కొరకు రైతుల నుంచి భూమిని కోరుతున్నారు, నిరుపయోగమున్న భూమిని రైతుల అప్పగించి, పవర్ , మరియు సోలార్ విద్యుత్ గ్రిడ్ కు అనుసంధానించే పనులు కోసం ఈరోజు ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు, అదనంగా రైతులకు ఆదాయం సమకూర్చడం జరుగుతుందని ఎకరానికి రూ 30,000 లు అందజేయడం జరుగుతుందని తెలిపారు, ఇప్పటికే మడకశిర ,కదిరి ప్రాంతాలలో, ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో అధికారులు వి శ్రీధర్, కే బాలకృష్ణ నాయక్ ,బాలాజీ, వరప్రసాద్, సర్పంచ్ రామాంజనేయులు,మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, చంద్ర,అశ్వర్థ్ రెడ్డి,పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప,జిల్లా కార్య దర్శి బీరే వేణుగోపాల్ రాయల్,నరేంద్ర రాయల్, కసిరెడ్డిపల్లి రాజా రెడ్డి,నాగమణి, జయరామ్,ఉమర్ ఖాన్,హాసన్ ఖాన్, మల్లా పల్లి మొహమ్మద్, వెంకట రెడ్డి, సుధాకర్ రెడ్డి, కన్నా రెడ్డి, సోమశేఖర్,నరేష్ యాదవ్, వెంకట రంగా రెడ్డి,ప్రభాకర్ , నరసురాం,కట్టుబడి అంజి నేయులు, మనోహర్,రామచంద్ర రెడ్డి, నీలకంఠారెడ్డి, సీఐ బోయ శేఖర్, ఇతర ప్రజాప్రతి నిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 08 నవంబర్, 2024

## బాసాగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

**రాయదుర్గం (రూరల్) నవంబర్ 07 సూర్య న్యూస్** ప్రజా సమస్యలు తీర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వాపోయారు.



గురువారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ అంశాలపై ప్రజా ప్రతినిధులు ఇటు అధికారుల మధ్య పరస్పరం ప్రశ్నోత్తల పర్వం కొనసాగింది. విద్యాశాఖకు సంబంధించి రాయంపల్లి సర్పంచ్ భర్త రామాంజనేయులు మాట్లాడుతూ స్కూల్ కమిటీ చైర్మన్ ల ఎన్నిక ప్రక్రియ తర్వాత ఏ ఒక్క గ్రామంలో కనీసం ప్రోటోకాల్ పాటించకుండా మధ్యాహ్న భోజనం మెనూ కూడా పాటించకుండా నిర్ణయాలు తీసుకోవడం వెనక ఆంతర్యం ఏంటి అని ఎంఈఓ నాగమణిని ప్రశ్నించారు. ఈ విషయంపై ఎంఈఓ నాగమణి సమాధానం ఇస్తూ త్వరలో హెడ్మాస్టర్లు మీటింగ్ ఏర్పాటు చేసి మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. తర్వాత కో ఆప్షన్ సభ్యుడు దిల్వార్ భాష మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ అంశానికి సంబంధించి ఎంఈఓ గారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు రానందున ప్రస్తుతానికి పనులు జరగడంలేదని తెలిపారు. రాయదుర్గం మండలాన్ని కూడా కరువు మండలాల జాబితాలో చేర్చాలని కోఆప్షన్ సభ్యుడు దిల్వార్ భాష ఎంపీడీవోను కోరారు. ఈ ప్రశ్నకు ఎంపీడీవో గారు స్పందిస్తూ నివేదిక ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాట్లాడుతూ గ్రామంలో రి సర్వే ప్రారంభమైందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే కొత్త రేషన్ కార్డులు జనవరిలో పరిష్కరిస్తామని అలాగే హౌసింగ్ రుణాలు వచ్చిన తర్వాత ప్రకటన తెలియజేస్తామని తెలిపారు. ఆరోగ్యశాఖ సంబంధించి అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు డాక్టర్ మాధవ్ మోహన్ తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో వారంలో ఒకసారి డ్రైడే ఫ్రైడే కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులు బిపి షుగర్ వంటి జబ్బులకు స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న ఎంపీపీ విద్యావతి తాసిల్దార్ నాగరాజ్ ఎంఈఓ నాగమణి డాక్టర్ మాధవ్ మోహన్, ఏవో మహేంద్ర,హౌసింగ్ ఏఈ కృష్ణ నాయక్, రంగస్వామి, ఏపీవో విజయభారతి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### దీపం-2 పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు

## 43 గ్యాస్ ఏజేన్సీల ద్వారా 4,02,331 బుకింగ్స్

**గ్యాస్ సిలిండర్ డెలివరి పొందిన 48 గంటలలో సొమ్ము బ్యాంకు ఖాతాకు జమ**

**ఆధార్ నెంబరుతో అనుసంధానమైన గ్యాస్ కనెక్షన్ కార్డు EKYC నమోదు చేసుకోవాలి**

**జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 07సూర్య న్యూస్:** సూపర్ సిక్స్ వాగ్దానాలలో ప్రతిష్టాత్మకముగా అమలుపరిచిన ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా




పొందు దీపం-2 పథకం ద్వారా తూర్పుగోదావరి జిల్లాలో గల 43 గ్యాస్ ఏజేన్సీల ద్వారా ఇప్పటివరకు గ్యాస్ సిలిండరు పొందుటకు 4,02,331 బుకింగ్స్ కాగా వాటిలో 3,59,462 మందికి గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డెలివరి చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి ఉచిత సిలిండరు పొందుటకు 2025 మార్చి 31 వ తేది లోపు బుకింగ్ చేసుకుని గ్యాస్ సిలందరు డెలివరి పొందుటకు సమయం ఉన్నదన్నారు. లబ్దిదారులు ఎవ్వరూ కూడా ఏవిధమైన ఆందోళనకు గురి కానవసరం లేదని, లబ్దిదారులు అందరూ ఆధార్ నెంబరుతో అనుసంధానమైన గ్యాస్ కనెక్షన్ కార్డుకు వారి యొక్క %జుఖ్జ% నమోదు మరియు బ్యాంకు అక్కౌంట్ లింకు చేసుకోవాలనారు. గ్యాస్ సిలిండర్ డెలివరి పొందిన తదుపరి లబ్దిదారుకు 48 గంటల తర్వాత పనిదినాలలో ప్రభుత్వం నుండి సొమ్ము బ్యాంకు ఖాతాకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ వంట గ్యాస్ సిలిండర్లు పూర్తిగా గృహవినియోగాలు కోసం మాత్రమే వినియోగించాలని జాయింట్ కలెక్టరు. చిన్న రాముడు తెలిపారు.తెలుపు రంగు రేషన్ కార్డుదారులు అందరూ దీపం 2 పథకమునకు అర్హులన్నారు. %జుఖ్జ% చేయించని వినియోగదారులు ఎవరైనా ఉంటే తమ దగ్గరకు వచ్చు గ్యాస్ డెలివరీ బాయ్ దగ్గర ఉండే మొబైల్ ద్వారా %జుఖ్జ% చేయించుకోవచ్చునన్నారు. %ూూ+% కనెక్షన్ కు తప్పనిసరిగా %జుఖ్జ% ఉండాలని తెలిపారు. ఈ పథకం అమలులో ఎప్పటికప్పుడు జిల్లా పౌరసరఫరాల సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అధికారులుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలు కొరకు సందేహాలు నివృత్తి కొరకు టోల్ ఫ్రీ నెంబర్ : 1967కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు ఆ ప్రకటనలో తెలిపారు.

### డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో

## రెండవ రోజు అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**కావలి నవంబర్ 07 సూర్య న్యూస్** గెలుపే లక్ష్యంగా ఆత్మీ విశ్వాసంతో క్రీడల్లో పోటీ పడాలని డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు





పేర్కొన్నారు. గురువారం రెండవ రోజు నాడు డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో అండర్ 19, 68వ అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా దామిశెట్టి సుదీర్ నాయుడు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటమితో సంబంధం లేకుండా జట్టు విజయమే లక్ష్యంగా పోరాడి ఆసియా క్రీడల స్థాయిలో కబాడీ ఆడేలా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మరియు చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే వ్యక్తికి మంచి భవిష్యత్తు ఉంటుందని అయినా తెలియజేశారు . అలాగే డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న రెండో రోజు అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో హోరాహోరీగా జరిగిన సెమీఫైనల్స్ 13 జిల్లాల నుండి వచ్చిన కబాడీ జట్లలో రెండో రోజు భాగంగా 7టీమ్ లో సెమీఫైనల్స్ కి ఈస్ట్ గోదావరి వర్సెస్ నెల్లూరు ఫస్ట్ సెమీఫైనల్ జరిగింది. ఈ ఫైనల్లో ఈస్ట్ గోదావరి గెలిచి ఫైనల్ కి ఎంటర్ అయింది అని అండర్ 19 స్కూల్ గేమ్స్ ఆర్గనైజర్ సెక్రెటరీ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు,మరియు టీచర్స్ ఆర్ ఐ ఓ శ్రీనివాసులు , స్టేట్ కబడ్డీ అబ్జర్వ్, గంగాధర్, నెల్లూరు జిల్లాఅండర్ 19ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శిరీష్ ,టోర్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,వై. సత్యనారాయణ, జేబీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ చిరంజీవి పిడి , డి వి ఎస్ కాలేజీ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. రమేష్ బాబు , డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్, దాసరి శివసాగర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లే అవుట్ లు ఎక్కడ అని మాజీ ఎమ్మెల్యే ప్రశ్న

**అది మా పరిధి కాదంటూ తప్పించుకున్న కమిషనర్**

**100 కోట్లు ఇస్తా ప్లీజ్ అన్న వార్తకి మాజీ ఎమ్మెల్యే కౌంటర్...నారా లోకేష్ కి 50 కోట్లు..కావలి ఎమ్మెల్యేకి 30 కోట్లు**

**మున్సిపల్ కమిషన్ కి 10 కోట్లు..నలుగురు మీడియా సోదరులకు వందకోట్లు ...లెక్కలు వివరించిన మాజీ ఎమ్మెల్యే**

**కావలి నవంబర్ 07 సూర్య న్యూస్** కావలి నియోజకవర్గం లో ప్రస్తుతం తమపై జరుగుతున్న దుష్ప్రచారాల పై మున్సిపల్ కమిషనర్ ని నిలదీసి, వాస్తవాలను తెలియజేసిన కావలి నియోజకవర్గ వైయస్సార్సీపి మాజీ శాసనసభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎంతో ఓపిగ్గా ఉన్నప్పటకీ తనపై పచ్చ మీడియా చేస్తున్న విషప్రచారాలపై ప్రజలకు నిజా నిజాలు తెలియాలని మున్సిపల్ కార్యాలయానికి రావడం జరిగిందని తెలిపారు. 2019 నుండి 2024 వరకు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 128 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కాలువలు గుంటలు ఆక్యుపై చేసి లేఅవుట్లు వేసి అమ్మి వేసినట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారు అని మండిపడ్డారు.వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా సరే ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లుగా మా దృష్టికి తీసుకు రావలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 128 ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జా కి గురైనట్లుగా కమిషనర్ ప్రెస్ మీట్ పెట్టి తెలిపియున్నారు. సదరు విషయమై కమిషనర్ ని నిలదీయగా అది మా పరిధిలో లేదని రెవిన్యూ డిపార్ట్మెంట్ వారి పరిధిలో ఉన్నట్లు చెబుతున్నారని, ఒకవేళ మున్సిపల్ కమిషనర్ తెలిపినట్లుగా 128 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయినట్లయితే ప్రభుత్వం వారు సదరు భూమిని గుర్తించి స్వాధీనం చేసుకుని చుట్టూ ఫెన్సింగ్ మరియు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఉండవచ్చు కదా అని నిలదీశారు... ముసునూరు శివాలయం



వద్ద ఆక్రమణలు చేసి రేకుల షెడ్డు ఏర్పాటు చేశారన్నారు. అలాగే బుడంగుంట వద్ద స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు అని తెలిపారు.. ఇవన్నీ భూ ఆక్రమణలు కాదా ఈ ఆక్రమణలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.. మేము అధికారంలో ఉండగా 130 మంది మీడియా సోదరులకు ఇండ్ల స్థలాలను కేటాయించడం జరిగిందని కానీ ఇంతవరకు ఆ స్థలాలను మీడియా ప్రతినిధులకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు.ఒకవేళ ఆ స్థలాలు ఇవ్వటానికి మనసు ఒప్పుకోక పోతే మీరు చెప్పున్నట్లుగా ప్రభుత్వ భూమి 128 ఎకరాలు కబ్జాకి గురి అయింది అంటున్నారు, కాబట్టి ఆ భూమిని గుర్తించి అందులో ఐదు ఎకరాలు భూమిని మీడియా సోదరులకు మరియు పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కొరకు ఇవ్వాలని కోరారు..అదేవిధంగా చిత్తూరు ఎమ్మెల్యే జగన్ ని బెంగళూరులోని బిజెపి నాయకులను ప్రస్తుతం జనసేన పార్టీలో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ని కలసి 100 కోట్లకు డీల్ కుదుర్చుకొని ఈ అవినీతి నుండి బయటపడేటట్టు చూడండి అని మాపై విషపూరితమైనటు వంటి రాతలు ఈ పచ్చ మీడియా లో లేనిపోని కథనాలు వ్రాస్తూ రాక్షసానందం పొందుతున్నారు.100 కోట్లు ఇస్తా ప్లీజ్ అన్న వార్తకి మాజీ ఎమ్మెల్యే కౌంటర్.నారా లోకేష్ కి 50 కోట్లు,కావలి ఎమ్మెల్యేకి 30 కోట్లు,మున్సిపల్ కమిషన్ కి 10 కోట్లు,నలుగురు మీడియా సోదరులకు వందకోట్లు చొప్పున పంచామని ఇవి తీసుకొని పేద ప్రజలను లేఔట్లలో స్థలాలు కొన్న వారిని వదిలేయాలంటూ వేడుకొన్నారు..చిత్తూరు ఎమ్మెల్యే జగన్ తో కలిసి గత 20 సంవత్సరాలుగా వ్యాపారం చేస్తున్నామని, అదేవిధంగా కర్ణాటకకు చెందిన మాజీ మంత్రి ఎం టి బి నాగరాజు తో గత 38 సంవత్సరాలుగా వ్యాపార లావాదేవీలు కలిగి ఉన్నాయని తెలిపారు. వారిద్దరూ మాకు పార్టీలతో సంబంధం లేకుండా మంచి మిత్రులని తెలిపారు. మాకు టిడిపిలోకి వెళ్లే అవసరం లేదని చివరి వరకు జగనన్న తోనే మా ప్రయాణమని తెలిపారు.

### చక్రద్వారబంధం గ్రామంలో

## జనవాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 06 సూర్య న్యూస్:** రాజ నగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలో ది.08వ తారీకు శుక్రవారం నాడు ఉదయం 10 గంటల నుండి రాజానగరం మండల స్థాయిలో మొట్టమొదటి సారి జనవాణి కార్యక్రమంలో 33 గ్రామాల ప్రజలు మీ గ్రామాల్లో ఉన్న రెవెన్యూ, విద్యుత్, పెన్షన్లు ఇలా పలు రకాల సమస్యలపై శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సమస్యలపై అర్జీలు రూపంలో అందజేయవచ్చును ఏ సమస్య పరిష్కారానికైనా అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోలం బడి కార్యక్రమం



**దగదర్తి నవంబర్ 07 సూర్య న్యూస్** మండల పరిధిలో ని చెన్నూరులో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు పొలంబడి నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు నాగరాజు మాట్లాడుతూ విత్తన శుద్ధి పెట్టుబడి తగ్గించేందుకు విధానాలను ఆయన రైతులకు వివరించినారు వరిలో తొలి దశలో వివిధ రకాల తెగుళ్ల వాటి యాజమాన్య రకాల పద్ధతులు వివరించారు పొలంబడి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఎస్.కె అబ్దుల్ రహీం వ్యవసాయ ప్రకృతి సిబ్బంది మరియు రైతుల పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైద్యసిబిరం ఏర్పాటు



**మహానంది నవంబర్ 07 సూర్య న్యూస్** మహానంది మండలం గాజులపల్లి గ్రామ మజరా గ్రామమైన ఆంజనేయ పురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. గురువారంరెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య సిబిరంలో గ్రామస్తులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేవాటిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

### గార్ల బయ్యారం సర్కిల్ పరిధిలో

## డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు: సీఐ రవి కుమార్

**మహబూబాబాద్ నవంబర్ 07 సూర్య న్యూస్:-** మద్యపానం మన సమాజంలో ఒక సాంఘిక సమస్యగా మారిందని గార్ల బయ్యారం సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవికుమార్ అన్నారు.



గురువారం సత్యనారాయణ పురం ప్రధాన రహదారిపై సిఐ ఆద్వర్యంలో గార్ల ,బయ్యారం సర్కిల్ పరిదిలో వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.నెంబర్ ప్లేట్స్ లేని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న 50 మంది కి కౌన్సిలింగ్ నిర్వహించారు.6 గురిపైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలను నడిపించడం వలన అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటాయని .ఈ అలవాటు వల్ల ప్రతి సంవత్సరం వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దారిలోని ప్రమాదాలకు కారణమవుతున్న మద్య మత్తు, అన్‌ఫిట్ డ్రైవింగ్, చట్టానికి విరుద్ధంగా ఉన్న ప్రవర్తన మన అందరినీ తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అందువల్ల, మద్యపానాన్ని నియంత్రించడం, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం అత్యంత అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి,జీనత్ కుమార్, గార్ల ,బయ్యారం సర్కిల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాదితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**మహానంది నవంబర్ 07సూర్య న్యూస్** మండలంలోని గాజులపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం ప్రమాద వశాత్తు గుడిసెలు కాలి బూడిదైన విషయం తెలిసిందే. సర్వం



కోల్పోయిన వారికి రెడ్ క్రాస్ సొసైటీ వారు గురువారం తహశీల్దార్ రమాదేవి ఆద్వ ర్యంలో నిత్యావసర సరుకుల తో పాటు వంట సామాగ్రి, దుప్పట్లు,50కేజీల బియ్యం, తార్పాల్ పట్టాలు, బాధితులకు అందజేశారు. ఈకార్యక్ర మంలోవి ఆర్ ఓ జోజిబాబు, మహానంది మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అమర్ నాద్,వైస్ చైర్మన్ కమలాకర్ నాయుడు, ట్రెజరర్ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు లాల్ మదర్, మద్దిలేటి, సత్యనారాయణ, మదన శేఖర్, పొన్నపాటి, తెలుగుదేశం పార్టీ నాయకులు మహేశ్వర రెడ్డి, రవిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నా ఇల్లే... పిల్లలకు బడి

**ప్రభుత్వ పాఠశాల ఏర్పాటే... నా జీవిత లక్ష్యం...అప్పటి దాకా నా ఇంటినే బడిగా నడుపుతా...నా శక్తి మేరకు ఈ పిల్లలకి విద్యనందిస్తా**

**క్రమ శిక్షణను నేర్పిస్తూ పాఠశాల టైమింగ్స్ ను అలవాటు చేస్తా...మూల ఆదివాసీ గ్రామ పెద్ద మనిషి**

**చర్ల నవంబర్ 07 సూర్య న్యూస్:** స్వార్థపూరితమైన సమాజంలో ఇంకా ప్రజలు వారి పిల్లల సంక్షేమం కోసం ఆలోచించే వారున్నారంటే అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. ఎలాంటి స్వార్థం లేకుండా... ఎవరి నుంచి ఏమీ ఆశించకుండా పిల్లల భవిష్యత్తు చక్కదిద్దాలని అకుంఠిత దీక్షతో నడుం బిగించారు.... జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారు ఈ మూల ఆదివాసీ గ్రామ పెద్ద మనిషి. వివరాల్లోకి వెళితే.... మండల పరిధిలోని సుబ్బంపేట పంచాయతీ ఆదివాసీ గ్రామాలైన రాజయ్య నగర్, క్రాంతి పురం గ్రామాల్లో విద్యార్థులు ఉన్నప్పటికీ అధికారులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మించలేదు దాని కారణంగా ఈ రెండు గ్రామాల పరిధిలో ఉన్న విద్యార్థులు ఇతర పంచాయతీ అయినా కొయ్యూరులో ఉన్న బడికి రెండు కిలోమీటర్లు ప్రయాణం చేసి వెళ్తున్నారు వెళ్లే క్రమంలో అటవీ ప్రాంతమైనందున విద్యార్థులకు పాములు, తేళ్లు, నక్కలు, కుక్కలు, పందుల నుండి ప్రాణ హాని జరిగే అవకాశం మెండుగా ఉంటుంది. దారి పొడవునా వాగులు ఉండడం వల్ల అవి దాటే సందర్భంలో కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది. అంతేగాకుండా వచ్చి పోయే దారి అడవి అయినందున దారి తప్పే అవకాశం కూడా ఉంటుంది. అలాగే ప్రధాన రహదారి దాటే సందర్భంగా యాక్సిడెంట్లు





జరిగే అవకాశం కూడా ఉంటుంది. ఈ భయం కారణంగానే తల్లిదండ్రులు విద్యార్థులను చదువులు మానిపించిన పరిస్థితి ఈ రెండు గ్రామాల పరిధిలో నెలకొన్నది. తల్లిదండ్రుల భయం కారణంగా పిల్లల్ని బడికి పంపించడం లేదు. అలా పంపించకపోవడంతో ఆ విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అలా ఎన్నటికీ జరగవద్దని ఆదివాసి బిడ్డలు చదువుకోకపోతే భవిష్యత్తులో వారు ఈ సమాజంలో గౌరవంగా బతకలేనని గుర్తించి ఆ గ్రామ పెద్ద మనిషి అయిన రేగ ఆంధ్రయ తన ఇంటిని పాఠశాలగా తీర్చి దిద్దారు. ప్రాథమిక విద్యకు సంబంధించిన చార్టులు, ఇతర పాఠ్య పుస్తకాలు తీసుకొచ్చి తానే స్వయంగా తన శక్తి మేరకు విద్యార్థులకు బోధన చేస్తూ ఉపాధ్యాయుడిగా తయారయ్యారు. పాఠశాల టైమింగ్ పాటిస్తూ ఆటలు ఆడించడం, ఏ రోజుకైనా అధికారులు స్పందించి ఈ రెండు ఆదివాసి గ్రామాల పరిధిలో ఒక ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేస్తారని, ఈ ఆదివాసి బిడ్డలకు చదువుని చెబుతారని ఆశతో క్రమం తప్పకుండా విద్యార్థులు క్రమశిక్షణ తప్పకుండా మా శక్తి మేరకు తోచిన విధంగా కృషి చేస్తున్నామని తన మనస్సులో మాట చెప్పుకొచ్చారు. ఇలా చేయకపోతే పిల్లలు చదువుల నుంచి బడి నుంచి డైవర్ట్ అవుతారని, తల్లిదండ్రులు కూడా ఈ పిల్లలని ఏదో పనికి పంపాలని ఆలోచిస్తారని, తద్వారా విద్యార్థులకు కూడా పనికి వెళ్లాలని ఆలోచన కలుగుతుందని, అది విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం చేస్తుందన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం అధికారులు ఈ గ్రామాల్లో పాఠశాల నిర్మించేంత వరకు తన ఇంటిని బడిగా నడుపుతానని... నా శక్తి మేరకు ఈ పిల్లలకి విద్యను అందిస్తానని క్రమశిక్షణ నేర్పిస్తానని పాఠశాల టైమింగ్స్ ను అలవాటు చేస్తానని స్పష్టం చేశారు.